



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 15 మార్చి 2026 | 11 పేజీలు




# ఇక ఆన్‌లైన్‌లోనే వాహనాల శాశ్వత రిజిస్ట్రేషన్



సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో

వాహనాల శాశ్వత రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు పారదర్శకతను పెంచే దిశగా రాష్ట్ర రవాణాశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు అమలులో ఉన్న పేపర్ ఆధారిత విధానాన్ని పూర్తిగా రద్దు చేసి, వాహనాల రిజిస్ట్రేషన్ పత్రాలను పూర్తిగా ఆన్‌లైన్‌లోనే సమర్పించే విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చింది. ఈ మేరకు రవాణాశాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేయగా శుక్రవారం నుంచి కొత్త నిబంధనలు అమల్లోకి వచ్చాయి. 8లో

- రిజిస్ట్రేషన్ పత్రాలు ఇకపై పూర్తిగా ఆన్‌లైన్‌లోనే సమర్పణ
- మాన్యువల్ దరఖాస్తులకు స్వస్తి... డీలర్లకు ప్రత్యేక లాగిన్‌లు కేటాయింపు
- హ్యాండ్లింగ్ చార్జీల పేరిట అదనపు వసూళ్లపై రవాణాశాఖ కఠిన చర్యలు
- కొత్త విధానంతో రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం, పారదర్శకత పెంపు

# తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమే

- అంజన్న ఆశీర్వాదయాత్ర సక్సెస్..
- దారి పొడవునా కాషాయమయం..
- అడుగడుగునా నీరా"జనాల జేజేలు"..
- అంజన్నకు మొక్కులు చెల్లించుకున్న బండి సంజయ్..



సూర్య మల్యాల

తెలంగాణలో రాబోయే ప్రభుత్వం బిజెపి పార్టీదేనని కరీంనగర్ ఎంపీ కేంద్ర సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. శనివారం కేంద్ర మంత్రి బండి సంజయ్ అంజన్న ఆశీర్వాద యాత్ర పేరుతో కరీంనగర్ నుండి కొండగట్టు అంజన్న స్వామి ఆలయం కు పాదయాత్ర చేపట్టారు. ఉదయం 7 గంటలకు కరీంనగర్ జిల్లా కేంద్రం నుండి ప్రారంభమైన యాత్ర కొండగట్టు అంజన్న (మిగతా 8లో)



# సర్కార్ దవాఖానలో డాక్టర్ గారి "వెరైటీ బర్త్ డే"

- ఓటీ జోన్‌లో కేక్ కటింగ్
- శస్త్రచికిత్స రోగులకు ఇన్ఫెక్షన్ ముప్పు
- వివాదాలకు కేంద్ర బిందువుగా మారిన ఏరియా ఆసుపత్రి
- వైద్యుల వింత పోకడలతో సర్వత్రా విమర్శలు



సూర్య వేములవాడ:

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ ఏరియా ఆసుపత్రి మరోసారి వివాదాలకు కేంద్రబిందువుగా మారింది. పవిత్రంగా భావించే ఆపరేషన్ థియేటర్ (ఓటీ) జోన్ ప్రాంతాన్ని కొందరు వైద్యులు, సిబ్బంది వేడుకల వేదికగా మార్చడంపై (మిగతా 8లో)

# పకడ్బందీగా పదో తరగతి పరీక్షల నిర్వహణ..

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే..



సూర్య కరీంనగర్ ప్రతినిధి

జిల్లాలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా సాగేందుకు అన్ని చర్యలు చేపట్టినట్లు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే పేర్కొన్నారు. శనివారం మొదటిరోజు కరీంనగర్లో ఓల్డ్ హై స్కూల్, ధన్గర్ వాడి పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షల సరళిని పరిశీలించారు. విధులు నిర్వర్తిస్తున్న అధికారులు సిబ్బందితో మాట్లాడారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షలు నిర్వహించాలని (మిగతా 8లో)

# పకడ్బందీగా పదవ తరగతి పరీక్షల నిర్వహణ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

పదవ తరగతి వార్షిక పరీక్షల సందర్భంగా శనివారం జగిత్యాలలోని ప్రభుత్వ పాఠశాల పురానిపేట పరీక్ష కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ బి. ఎస్ లత పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో నిర్వహణ విధానం, ప్రశ్న పత్రాల భద్రత, హాల్ టికెట్ల పరిశీలన ప్రక్రియలను ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు సమకూర్చడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. పరీక్షా గదుల్లో వెలుతురు, తాగునీరు, శౌచాలయాల నిర్వహణ సక్రమంగా ఉన్నాయా అనే విషయాలను పరిశీలించారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు



రాయడానికి అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. మొబైల్ ఫోన్లు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కేంద్రంలోకి అనుమతించరాదని స్పష్టం చేశారు. సీసీ కెమెరాల పర్యవేక్షణ సక్రమంగా కొనసాగాలని సూచించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. పరీక్షల సమయంలో పారదర్శకత, క్రమశిక్షణ పాటించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. పరీక్షా సిబ్బంది తమ విధులను నిబద్ధతతో, భాద్యతగా నిర్వహించాలని సూచించారు. ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. విద్యుత్ సరఫరా అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. పరీక్షలు పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వారి వెంట జిల్లా విద్యాధికారి కె. రాము, తహసీల్దార్ రామ్మోహన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా నిధులు విడుదల చేయాలి

**- పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయాలి**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రెండు విడుతల రైతు భరోసా నిధులను వెంటనే ఖాతాల్లో జమ చేయాలనీ ఓసి జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, జగిత్యాల జిల్లా కన్వీనర్ మహంకాళి రాజన్నలు కోరారు. అన్నదాతలకు అండగా రైతుల సమస్యలు తీర్చాలని ఓసి నేత ముచ్చ సమ్మిరెడ్డి నిరాహార దీక్ష హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఓసి జేఏసీ, రైతు ప్రజా సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో చేపట్టగా జగిత్యాల నుండి మహంకాళి రాజన్న, ఎన్నం కిషన్ రెడ్డి, ఓసీ జేఏసీ నాయకులు కట్కూరి చంద్రమౌళి, సూర శ్రీనివాస్‌లు హాజరై సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓసిల్లోని పేదల కోసం ప్రభుత్వం సంక్షేమ పథకాలు



అమలు చేయాలనీ, ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లు జారిలో అధికారులు అలసత్వం ప్రదర్శించవద్దన్నారు. రెండు లక్షలకు పైగా రుణాలు ఉన్న రైతులు ఆపై మొత్తాన్ని చెల్లించినప్పటికి మిగతా 2 లక్షలు పూర్తిస్థాయిలో రైతులకు రుణమాఫీ చేయాలనీ ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. సన్న, దొడ్డు రకాల వరికీ ఐదు వందల బోనస్ ఇవ్వాలన్నారు. పొలాడి రామారావు పిలుపిచ్చిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలోపే రైతు భరోసా, రుణమాఫీ చేయాలనీ కిషన్ రెడ్డి, రాజన్నలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. యాప్ ల్లో కాదు షాపుల్లో ఎరువులు అందించాలన్నారు. ఏప్రిల్ 28 న కరీంనగర్ లో లక్షమంది రైతులతో నిర్వహించే రైతు మహా గర్జన సమరబేరి సభను విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. నిరాహార దీక్షలో ఓసి జేఏసీ, రైతు ప్రజాసంఘాల వేదిక జాతీయ అధ్యక్షులు పొలాడి రామారావు, ఓసి జేఏసీ రాష్ట్ర నాయకులు అయిలేని మల్లికార్జున్ రెడ్డి, కంకణాల సరోజన, పెండ్యాల రాంరెడ్డి, స్వామిరెడ్డి, బుర్ర శ్రీనివాస్ గౌడ్, పోరెడ్డి శంతన్ రెడ్డి, సంధి తిరుపతి రెడ్డిలు పాల్గొన్నారు.

## బోరు మోటార్ ప్రారంభం...

**- హామీ నెరవేర్చుకున్న కౌన్సిలర్ శిరీష నవీన్**

**సూర్య మెట్‌పల్లి**

పట్టణంలోని బంటు పేట మాల సంఘ భవనంలో నూతన బోరు మోటార్ ను 14వ వార్డు కౌన్సిలర్ ధోనికెల శిరీష నవీన్



కొబ్బరికాయ కొట్టి ప్రారంభించి తాను ఇచ్చిన హామీని నెరవేర్చుకున్నారు. మాల సంఘ భవనంలో పాత బోర్ మోటర్ చెడిపోవడంతో ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కౌన్సిలర్ ధోనికెల శిరీష నవీన్ నూతన మోటార్ ఏర్పాటు చేయగా శనివారం దానిని ప్రారంభించారు. అనంతరం బంటు పేట మాల సంఘ సభ్యులు, మహిళలు కౌన్సిలర్ దంపతులను సన్మానించి అమ్మవారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు బిట్లుగు కార్తీక్, కారం నరేష్, గుమ్మ డి విక్రమ్, కంబ అశోక్,కంబ నాగరాజు, బొలుమల్ల సుమన్, కారం కిషోర్,బొల్లుమల కిరణ్ రాజేందర్, మహిళా సంఘ సభ్యులు దొంగేరి విజయ, పొట్ట లలిత, కారం రజినీ, లక్ష్మీ, రాసమొల్ల రాజమణి, బొలుమల్ల దివ్య, కారం అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## కొడిమ్యాలలో ఉచిత వైద్య శిబిరం

**- 300లకు పైగా మందికి వైద్య పరీక్షలు**

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి సహకారంతో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించా లనే లక్ష్యంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో సుమారు 300 మందికి మెడికవర్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ నాగరాజు, డాక్టర్ రాకేష్ వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన రోగులకు షుగర్, బీపీ, ఈసీజీ, 2ఈ–ఎకో వంటి పరీక్షలు చేసి రోగనిర్ధారణ అనంతరం ఉచితంగా మందు లు అందజేశారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు చేరువ చేయాలనే ఉద్దేశంతోనే ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మెడికవర్ ఆసుపత్రిలో 24 గంటల పాటు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జీవన్ రెడ్డి, ఉప సర్పంచ్ గుర్రం నర్సయ్య, మెడికవర్ మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, దాసరి చంద్రశేఖర్, వినోద్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లె ప్రకృతిని పరిరక్షించాలి

**- మున్సిపల్ కమిసినర్ కీర్తి నాగరాజు**

**సూర్య,రాయికల్**

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రాయికల్ మున్సిపాలిటిలో 5వ వార్డులో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు నర్సరీ, పల్లె ప్రకృతి వనంను సందర్శించారు. ఈ



సందర్భంగా అయన మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా చెట్లు నాటే కార్య క్రమం ఉన్నందున చెట్లను పెంచే కార్యక్రమం యుద్ధ ప్రాతిపదికన మొదలు పెట్టాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ హరీష్,జవాన్ వినయ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాలికలకు హెచ్పీవీ టీకాలను వేయించాలి

**- జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్. శ్రీనివాస్**

**సూర్య,రాయికల్**



సెర్వికల్ క్యాన్సర్ రాకుండా నివారణకు ముందస్తుగా 13 ఏళ్ల బాలికలకు హెచ్‌పీవీ టీకాలను తప్పనిసరిగా వేయించాలని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్.శ్రీనివాస్ అన్నారు.రాయికల్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ఆయన టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 13 ఏళ్ళ బాలికలు టీకాలను వేయించుకోవాలని, ముందస్తు జాగ్రత్తలు తప్పకుండ పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ జీ.శ్రీకాంత్, ల్యాబ్ టెక్నీషియన్స్ సంతోష్, డిఈఓ పవన్ కుమార్, ఏఎన్ఎమ్‌లు,ఆశ కార్యకర్తలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో ఇంటర్మీడియట్ మూల్యాంకనం ప్రారంభం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్‌కేఎన్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదివారం నుండి మొదటి విడత మూల్యాంకనము ప్రారంభమవుతుంది అని క్యాంప్ ఆఫీసర్ బి నారాయణ తెలిపారు. మొదటి విడతలో ఆంగ్లము, తెలుగు, హిందీ, గణితము,రాజనీతి శాస్త్రము (సివిక్స్) మొదలైన సబ్జెక్టులలో మూల్యాంకనము ప్రారంభించబడుతుంది. వివిధ కళాశాలలకు చెందిన అధ్యాపకులు వారి కళాశాల లాగిన్ నుండి అపాయింట్మెంట్ ఆర్డర్ డౌన్లోడ్ చేసుకొని ప్రిన్సిపాల్ ద్వారా రిలీవింగ్ ఆర్డర్ తీసుకొని మూల్యాంకన కేంద్రంలో ఉదయము 10 గంటలకు రిపోర్ట్ చేయవలసిందిగా సూచించారు. నాట్ ఎగ్జామినర్ ఆర్డర్ కళాశాల లాగిన్‌లో లేని పక్షంలో క్యాంప్ ఆఫీసర్ ను సంప్రదించ వలసిందిగా బి నారాయణ తెలియజేశారు. మూల్యాంకన విధులలో ఎవరికి మినహాయింపు లేదని ఆర్డర్స్ వచ్చిన ప్రతి ఒక్కరూ విధులలో చేరవలసిందిగా టీజీబీఐఈ నిబంధనల ప్రకారం విధులలో పాల్గొనని వారిపై చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా తెలియజేశారు

## రంజాన్ పండుగకు ఇబ్బందులు లేకుండా చూడాలి

**- ఈద్గా వద్ద ఏర్పాట్లు పరిశీలించిన మున్సిపల్ చైర్పర్సన్**

**సూర్య జగిత్యాల అర్బన్**

రంజాన్ పర్వదినం పురస్కరించుకొని ఈద్గా వద్ద ఏర్పాట్లను మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ శనివారం పరిశీలించారు. ఈ సంద



ర్భముగా మాట్లాడుతూ ముస్లిం సోదర సోదరిమణులకు పవిత్ర పర్వదినం అయిన రంజాన్ పండుగకు ఈద్గా వద్ద ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని, సకాలములో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వీరి వెంట మున్సిపల్ వైస్ చైర్మెన్ జీనత్ పర్వీన్ మునిరొద్దీన్, స్థానిక కౌన్సిలర్ పంబలా సుజాత రాము, కౌన్సిలర్లు ఖాజా కమలుద్దిన్, మహమ్మద్ ఆయుబ్ ఖాన్, వాడికుద్దీన్ అన్సారీ, అధికారులు ఎఈ లక్ష్మి, శానిటరీ ఇన్స్పెక్టర్ లత, రాము, వార్డు అధికారి సంతోష్ వర్క్ ఇన్స్పెక్టర్ రంజిత్ ఉన్నారు.

## అంగన్ వాడికి స్లాబ్...

**సూర్య, గొల్లపల్లి**

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం గంగదేవిపల్లె గ్రామంలో తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశానుసారం గంగాదేవిపల్లె గ్రామంలో అంగన్ వాడి సెంటర్‌కు శనివారం స్లాబ్ పోయడం జరిగింది. ఈ



కార్యక్రమంలో గంగాదేవిపల్లె గ్రామ సర్పంచ్ కొలకాని జలంధర్, ఉప సర్పంచ్ మని సాయి, మాజీ సర్పంచ్ బాలుసాని రాజు, వార్డు మెంబర్ బోయపోతు రాజేష్, వార్డు సభ్యులు మరియు ఎఈ కళ్యాణ్, అసిస్టెంట్ ఏఈ హరీష్, అంగన్ వాడి టీచర్ స్వప్న, రాఘవపట్నం గ్రామ సర్పంచ్ కాసారపు భవాని, అరవింద్ గౌడ్, గ్రామస్థులు పాల్గొన్నారు.

### రాజన్న సిరిసిల్లలో
## ప్రశాంతంగా పదో తరగతి పరీక్షల ప్రారంభం
### - కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్ గరిమ అగ్రవాల్



**సూర్య, రాజన్న సిరిసిల్ల.**
రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా శనివారం పదో తరగతి పబ్లిక్ పరీక్షలు అత్యంత ప్రశాంత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. పరీక్షల మొదటి రోజు కావడంతో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్వయంగా పలు పరీక్షా కేంద్రాలను సందర్శించి తనిఖీలు చేపట్టారు. జిల్లా కేంద్రం లోని కుసుమరామయ్య ఉన్నత పాఠశాల, నెహ్రూ నగర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించిన కలెక్టర్ అక్కడ విద్యార్థులు పరీక్షలు రాస్తున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రాల్లో విద్యార్థులకు కల్పించిన తాగునీరు, వెలుతురు వంటి కనీస వసతులను పర్యవేక్షించి, పరీక్షల నిర్వహణలో నిబంధనలు కచ్చితంగా పాటించాలని అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం శివనగర్‌లోని బాలుర ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రాన్ని కూడా ఆమె తనిఖీ చేశారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 34 పరీక్షా కేంద్రాల్లో తొలిరోజు పరీక్షలు సజావుగా సాగాయి. జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతే గీతా నగర్‌లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల కేంద్రాన్ని సందర్శించి భద్రతా ఏర్పాట్లను పర్య వేక్షించగా, రెండు ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు జిల్లాలోని మరో 10 పరీక్షా కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాయి. విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసేలా అన్ని రకాల ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.జిల్లా విద్యా శాఖ అధికారి డాక్టర్ బి. జగన్ మోహన్ రెడ్డి వెల్లడించిన వివరాల ప్రకారం,జిల్లా వ్యాప్తంగా మొత్తం 7,307 మంది విద్యార్థులకు గాను 7,299 మంది హాజరయ్యారు. కేవలం 8 మంది విద్యార్థులు మాత్రమే గైర్హాజరు కాగా, మొత్తం 99.89 శాతం హాజరు నమోదైనట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకో కుండా మొద టి రోజు పరీక్ష విజయ వం తంగా ముగి సిందని ఆయన పేర్కొన్నారు.



## గృహ అవసరాలకు సైతం ఉపయోగపడే మొక్కలు పెంచాలి
### - మొక్కల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి -కలెక్టర్ గరిమ అగ్రవాల్
### - ప్రజా పాలన -ప్రగతి ప్రణాళికలో భాగంగా నర్సరీల్లో పరిశీలన

**సూర్య, రాజన్న సిరిసిల్ల**
గృహ అవసరాలకు సైతం ఉపయోగపడే మొక్క లను నర్సరీల్లో పెంచాలని మున్సిపల్ అధికారు లను కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రజాపాలన–ప్రగతి ప్రణాళికలో భాగంగా సిరి సిల్ల పట్టణంలోని సాయి నగర్, జే పీ నగర్‌లో సిరిసిల్ల మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన




నర్సరీలను కలెక్టర్ శనివారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయా నర్సరీల్లో ఎన్ని రకాలు, ఎన్ని మొక్కలు పెంచుతున్నారనే వివరాలు అడిగి తెలుసుకున్నారు.నర్సరీ మొత్తం పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడు తూ.. సిరిసిల్ల మున్సిపల్ ఆధ్వర్యంలోని నర్సరీ లో రోడ్ల వెంట, అలాగే ఇతర చోట్ల నాటే మొక్క లతో పాటుగా గృహ వినియోగానికి ఉపయో గపడే మొక్కలు సైతం పెంచాలని సూచించారు. మునగ, పండ్ల, ఇతర రకాల మొక్కలను నర్స రీల్లో సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఎండా కాలం నేపథ్యంలో మొక్కలకు నీటిని పడుతూ సంరక్షించాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశా లకు అనుగుణంగా ప్రణాళిక ప్రకారం మొక్కలను



సిద్ధంగా ఉంచాలని స్పష్టం చేశారు. పరిశీలనలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ ఆర్డిఓ వెంక టేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సాగు నీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నాం
### - ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
### - రుద్రంగికి చేరిన ఎల్లంపెల్లి జలాలకు పూజలు చేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**సూర్య, రుద్రంగి**
నియోజవర్గంలో రైతులకు సాగు నీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నా మని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. రుద్రంగి మండల కేంద్రం లోని గండి వేంకటేశ్వర ఆలయం వద్ద గోదావరి జలాలకు నాయకులతో కలిసి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పూజలు నిర్వహించి కాలువ, నాగారం చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో రైతు లకు సాగు నీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎల్లంపల్లి ప్రాజె క్టు నుండి వచ్చే నీరు ఒక మోటర్ మరమ్మత్తులు చేయడం వల్ల నీరు కొంత ఆలస్యంగా వచ్చింద న్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులను రాజుగా చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నా మన్నారు. రైతులకు రుణమాఫీ, సన్నాలకు బోనస్, మక్కలకు మద్దతు ధర ఇవ్వడం జరిగింద న్నారు. కలికోట సూరమ్మ చెరువు ప్రాజెక్టుకు నిధులు మంజూరు చేయడం జరిగిం దన్నారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి అయం లోనే నాగారం చెరువును పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి, సర్పంచ్ గండి నారా యణ,నాయకులు తర్రె మనోహార్,ఎర్రం గంగ నర్సయ్య,గట్ల మీనయ్య లతో పాటు పాల్గొన్నారు.



## వినియోగంలోకి "ప్రయాణ ప్రాంగణం"
### - నర్మాల మానేరు క్యాంపు బస్ షెల్టర్‌ను వినియోగం లోకి తెచ్చిన సర్పంచ్ అర్చన

**సూర్య, గంభీరావుపేట**
గంభీరావుపేట మండలం నర్మాల మానేరు క్యాంపు ప్రయాణ ప్రాంగణం గ్రామ సర్పంచ్ రాజబోయిన అర్చన–ఆంజనేయులు పాలక వర్గంతో కలిసి విని



యోగంలోకి తీసుకువచ్చారు. ప్రయాణ ప్రాంగణం ఏళ్లుగా నిరుపయోగంగా మారి చెట్ల కొమ్మలు,పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి ప్రయాణికులు ఎండకు ఎండుతూ తీవ్ర ఇబ్బందులు పడుతుండడంతో వెంటనే స్పందించిన సర్పం చ్ అర్చన పిచ్చి మొక్కలు చెట్ల కొమ్మలు తొలగింపజేసి ప్రయాణ ప్రాంగణ ఆవరణలో మొరం పోయించి వినియోగంలోకి తీసుకువచ్చారు. ప్రయాణి కులు, గ్రామస్తులు పాలకవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఉరి వేసుకొని యువకుడు మృతి

**సూర్య, బోయినపల్లి**
మండలం కొదురుపాక గ్రామానికి చెందిన కాయి తోజు శ్రీనివాస్ కుమారుడు కాయితోజు దిలీప్ (26) అనే యువకుడు ఎంబీఏ చదివాడు. ఉద్యోగం లేక పోవడం కుటుంబ ఆర్థిక పరిస్థితులు బాగా లేకపోవ డంతో డిప్రెషన్‌కు గురై శుక్రవారం రాత్రి సమయం



లో ఇంట్లో ఉన్న ఇనుప రాడుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అతని తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి నట్లు ఎస్ఐ రమాకాంత్ తెలిపారు.

## పారిశుధ్య కార్మికురాలి నిజాయితీకి 'నీరాజనం'

**సూర్య, వేములవాడ**
భక్తి వెల్లివిరిసే వేములవాడ రాజన్న సన్నిధిలో ఒక పారిశుద్ధ్య కార్మికు రాలు తన నిజాయితీతో అందరి మనసు గెలుచుకున్నారు. లక్షల



విలువైన బంగారం కళ్లముందు కనిపిస్తున్నా, ఏమాత్రం ఆశపడకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించి "నిజాయితీకి పేదరికం అడ్డుకాదని నిరూపించారు.వరంగల్ జిల్లా లింగాల ఘనపురం మండలం కుందారం గ్రామానికి చెందిన భక్తుడు రేసు సతీష్ ఇటీవల వేములవాడ భీమేశ్వర ఆలయాన్ని సందర్శించారు. ఆ సమయంలో ఆయన చేతికున్న సుమారు 4 తులాల బంగారు బ్రాస్లెట్ (విలువ సుమారు రూ. 8లక్షలు) ఆలయ ప్రాంగ ణంలో జారి పడిపోయింది. ఆ విలువైన వస్తువు పోయిందని ఆయన ఆవేదన చెందుతుండగా, అక్కడ విధుల్లో ఉన్న సానిటేషన్ కార్మికురాలు డబ్బు నాగమణికి అది దొరికింది.సాధారణంగా అంత పెద్ద మొత్తంలో బంగారం దొరికితే ఎవరైనా తడబడతారు, కానీ నాగమణి మాత్రం వెంటనే ఆలయ అధికారుల వద్దకు వెళ్లి ఆ బ్రాస్లెట్‌ను అప్పగించారు. అధికారులు వెంటనే భక్తుడు సతీష్‌ను సంప్రదించి, ఆయన సొత్తును క్షేమంగా అందజే శారు. నాగమణి ప్రదర్శించిన ఈ అరుదైన నిజాయితీని ఆలయ ఈవో రమాదేవి ప్రత్యేకంగా కొనియాడారు. "ఆలయంలో ఏళ్ల తరబడి సేవ చేస్తు న్న నాగమణి వంటి సిబ్బంది మాకు గర్వకారణమని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయం తరపున ఒక చీరను బహుకరించడమే కాకుండా, ఈవో తన వ్యక్తిగత పక్షాన మరో చీరను అందించి, నాగమణిని ఘనంగా సత్కరించారు.

## పది పరీక్షలు ప్రారంభం

**సూర్య, రుద్రంగి**
రుద్రంగి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు శనివారం ప్రశాం తంగా ప్రారంభమ య్యాయి. విద్యార్థు



లు పరీక్ష సమయానికి ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు 144 సెక్షన్ అమలు చేశారు. 199 మంది విద్యా ర్థులు పరీక్షలకు హాజరుకావాల్సి ఉండగా 198 మంది విద్యార్థులు హాజరై య్యారని అధికారులు తెలిపారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని పరీక్ష కేంద్రా ల వద్ద విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగిందని అధికారులు తెలిపారు. పరీక్ష కేంద్రాన్ని తహసీల్దార్ పుష్పలత, ఎస్ఐ మోతిరాం, మండల విద్యాధికారి రామకృష్ణ తనిఖీ చేశారు.

# అన్నదాత కన్నీరు పెడితే దేశానికి అరిష్టం

## - రైతన్నలకు ఇచ్చిన మాట ప్రభుత్వం నిలబెట్టుకోవాలి - నిరవధిక దీక్షకు భారీగా మద్దతు

**సూర్య, హుజురాబాద్**

దేశానికి అన్నం పెట్టే రైతన్నను ప్రభుత్వాలు తమ ద్వంద విధానాలతో ఇబ్బందుల పాలు చేస్తున్నాయని, అన్నదాత కన్నీరు పెడితే దేశానికరిష్టమని, ఇప్పటికైనా రైతన్నల కన్నీళ్లకు అడ్డుకట్ట వేయాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలు నిలబెట్టుకోక పోవడంతో వ్యవసాయ రంగం సంక్షోభంలో ఉందని, దాన్ని నిరసిస్తూ రైతు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రైతు నాయకుడు ముచ్చ సమ్మిరెడ్డి నిరవధిక నిరాహార దీక్ష హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద శనివారం చేపట్టారు. అంతకు ముందు హుజురాబాద్ డివిజన్ లోని హుజురాబాద్, సైదాపూర్, ఎల్కతుర్తి, భీమదేవరపల్లి, కమలాపూర్, జమ్మికుంట, వీణవంక, ఇల్లంతకుంట, శంకరపట్నం తదితర మండలాల నుంచి హుజురాబాద్ బస్ డిపో క్రాస్ రోడ్డు నుండి ఎడ్ల బండి పై అంబేద్కర్ చౌరస్తా వరకు డప్పు చప్పుళ్లతో ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి నిరాహార దీక్ష ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతు, ప్రజా సంఘాల సమాఖ్య జాతీయ అధ్యక్షులు పోలాడి రామారావు, సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకట స్వామి లు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు రుణమాఫీ, రైతు భరోసా లాంటి అనేక హామీలు ఇచ్చిందన్నారు. ప్రభుత్వం వచ్చి రెండున్నర సంవత్సరాలు



దాటుతున్న ఇప్పటి వరకు ఏ ఒక్క వాగ్దానం కూడా సక్రమంగా నిర్వర్తించలేకపోయిందన్నారు. ఏ సమస్య అయినా గురించి మాట్లాడాల్సి వచ్చిన గత ప్రభుత్వం పొరపాటు చేసిందని చెప్పడం తప్ప ఈ ప్రభుత్వం ఏం చేస్తుందో... ఏం చేసిందో చెప్పే పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం లేదన్నారు. రైతు భరోసా ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటి వరకు ఒక్కసారి తప్ప మిగతా సమయాల్లో రైతులకు ఇవ్వకుండా చేతులెత్తేసిందన్నారు. రెండు లక్షల రుణమాఫీ చేశామని ప్రభుత్వం చెప్తుందని కానీ రైతులకు మాత్రం రుణమాఫీ పూర్తిగా జరగలేదని అన్నారు. ఒకవైపు ఎరువుల కొరత.... మరొక వైపు మద్దతు ధర... లేకపోవడం జరుగుతుందన్నారు. ఎరువుల కొనుగోలుకు యాప్ పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రైతుల విషయంలో చేసిన తప్పులు తెలుసుకొని రైతును ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. రైతు ఏడ్చిన రాజ్యం... ఎద్దు ఏడ్చిన రాజ్యం... ప్రపంచంలో ఎక్కడ నిలబడలేదని అన్నారు. రైతును నిర్లక్ష్యం చేస్తే ప్రభుత్వాలు కూలిపోక తప్పదని వారు హెచ్చరించారు. రైతుల కోసం... రైతు ప్రయోజనాల కోసం... నిరవధిక నిరాహార దీక్షకు చేపట్టిన ముచ్చ సమ్మిరెడ్డిని అభినందించారు. సమ్మిరెడ్డి దీక్షను చూసిన ప్రభుత్వం కళ్ళు తెరుచుకొని చేసిన తప్పు దిద్దుకోవాలన్నారు. రాజకీయాలకతీతంగా వివిధ పార్టీల నాయకులు, రైతు సంఘాల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, యువకులు దీక్షకు మద్దతుగా పాల్గొన్నారు. దీక్షకు మద్దతు ప్రకటించిన వారిలో ఉమ్మడి జిల్లా రెడ్డి జేఏసి అధ్యక్షుడు పెండ్యాల రాం రెడ్డి, బిసి గౌడ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్ గౌడ్, పెన్షన్ సంఘాల ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్, రైతు మిత్ర ప్రజా సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు గూడూరి స్వామి రెడ్డి, ప్రధాన కార్యదర్శి చందుపట్ల నరసింహా రెడ్డి, కాశిరెడ్డి మహేందర్ రెడ్డి, సంధి తిరుపతి రెడ్డి, కంకణాల సరోజన, రావుల భాస్కర్ రెడ్డి, పోరెడ్డి ఇంద్ర సేనా రెడ్డి, రెడ్డి సంపత్ రెడ్డి, కళకుంట్ల సత్యనారాయణ రావు, ఉమ్మెంతుల శ్యాం సుందర్ రెడ్డి, రవీందర్ రావు, మనోహర్ శర్మ, రమణా రెడ్డి, పోతారం భాస్కర్, వెంకటేశన్, యెన్నం కిషన్ రెడ్డి, అయిలేని మల్లిఖార్జున రెడ్డి, పోరెడ్డి శంతన్ రెడ్డి, ఎడవెల్లి కొండాల్ రెడ్డి, ఏనుగు చొక్కా రెడ్డి, ఐత నాగరాజు, మహంకాళి రాజన్న, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

### కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ

**సూర్య చొప్పదండి**



చొప్పదండి మండలంలోని మంగళపల్లి గ్రామానికి చెందిన లబ్ధిదారులకు, కళ్యాణ లక్ష్మి చెక్కులను గ్రామ సర్పంచ్ పెద్దెల్లి శారద -సురేష్,, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెల్మ బాలకృష్ణారెడ్డి అందజేశారు.. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు,, గ్రామస్తులు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ నూతన గృహ ప్రవేశాల్లో ప్రణవ్ బాబు

**సూర్య, హుజురాబాద్ రూరల్**

హుజురాబాద్ మండలంలోని కాట్రపల్లి, శాలపల్లి - ఇందిరానగర్ గ్రామాలలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశానికి శనివారం హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేద ప్రజలు ఇండ్లు నిర్మించుకోవాలనే కలలను కాంగ్రెస్ ప్రభుత్వం నిజం చేసిం దన్నారు. రెండో విడత ఇందిరమ్మ ఇల్లు ఏప్రిల్ నెలలో ప్రభుత్వం మంజూరు చేస్తుం దన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ప్రణవ్ బాబును సన్మానిం చారు. తిరిగి ఆయన లబ్ధిదారులను సన్మానించారు. ఈ కార్యక్ర మంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



### పలు కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య చొప్పదండి**

చొప్పదండి మండల కేంద్రంలో పలు కార్యక్రమాల్లో భాగంగా ముందుగా మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు మరియు మండల ఉన్నతాధికారుల సమీక్ష సమావేశానికి స్థానిక శాసనసభ్యులు మేడిపల్లి సత్యం హాజరై,, రాబోవు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామాలలో నీటి ఎద్దడి రాకుండా చూసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. గ్రామాల వారీగా మంజూరైన ఉపాధి హామీ సీసీ రోడ్లు, అంగన్వాడీ కేంద్రాలు, గ్రామ పంచాయతీ భవనాలు, మహిళా సంఘ భవనాలను తొందరగా పూర్తి చేయాలని కోరారు. రాబోవు రోజుల్లో కూడా మండలానికి అధిక నిధులు మంజూరు చేసి అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండలంలోని 60 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు,, తదుపరి చొప్పదండి వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రాథమిక సహకార సంఘంఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా ఇటీవల చాకుంట అడ్డ రోడ్డు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన చిలుక ప్రదీప్ కుమార్,, తాటికొండ సాయికిరణ్ కుటుంబాలను పరామర్శించి రెండు కుటుంబాలకు తల పదివేల రూపాయల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు.. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత- శ్రీనివాస్, వైస్ చైర్ పర్సన్ పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్ , మార్కెట్ ఛైర్మన్ కొత్తూరు మహేష్, మండల కాంగ్రెస్ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు,అధికారులు పాల్గొన్నారు..

### ఆర్ఎంపి పిఎంపీ మండల అసోసియేషన్ ప్రమాణ స్వీకారం..

**సూర్య రామడుగు**



రామడుగు మండలం ఆర్.ఎం.పి పి.ఎం.పి అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం రామడుగు మండల కేంద్రం సంఘభవనం లో జరిగింది. మండలఅధ్యక్షులు గా మిట్టపెల్లి బాబ్జి ప్రధానకార్యదర్శిగా రమణ కోశాధికారిగా నాగరాజు కార్యవర్గ సభ్యులుగా ప్రమాణస్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో జోనల్ అధ్యక్షులుడి.మనోహార్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కాసం రవీందర్ రెడ్డి జిల్లా ప్రధానకార్యదర్శి చెన్నమాధ వుని నర్సింహారాజు జిల్లా కోశాధికారి సంపత్ జోనల్ ఉపాధ్యక్షులు సంజీవరెడ్డి సమ్మిరెడ్డి లక్ష్మణ్ గౌడ్ దూడం శ్రీనివాస్ సత్యనారాయణ మల్లేశం జోనల్ జిల్లారామడుగు ఆర్.ఎం.పి పి.ఎం.పిసంఘ సభ్యులు పాల్గొన్నారు.

### పేదింటి ఆడబిడ్డకు పుస్తె మట్టెలు అందజేసిన గడ్డం నాగరాజు

**సూర్య - మానకొండూర్**

మండల కేంద్రానికి చెందిన జన్ను కరుణ - బాబు చెల్లెలు జన్ను శ్రీ వాణి వివాహం సందర్భంగా వారికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గడ్డం నాగరాజు పుస్తె మట్టెలు అందజేసి వధువు వరులను ఆశీర్వదించారు.బాబు కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. కాగా వధువు కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు గడ్డం నాగరాజు కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మానకొండూరు గ్రామ శాఖ అధ్యక్షులు పిట్టల మధు, బోడ రాజశేఖర్, రాచకట్ల వెంకటస్వామి, తాళ్లపల్లి పరశురాములు, బొమ్మరవేణి మల్లయ్య, బొల్లం అనిల్, పిట్టల నరేష్, బుర్ర శ్రీను తదితరులు పాల్గొన్నారు.



### మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

#### - చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య గంగాధర**



మహిళలు అన్ని రంగాల్లో రాణించి రాజకీయ, ఆర్థిక శక్తిగా ఎదగాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సూచించారు. గంగాధర మండలం బూరుగుపల్లి గ్రామ స్వశక్తి సంఘం మహిళలు శనివారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను గంగాధర ప్రజా కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామంలో అదనపు స్వశక్తి సంఘం భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని మహిళలకు హామీ ఇచ్చారు. తాము కోరగానే స్వశక్తి సంఘ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే మహిళల కృతజ్ఞతలు తెలిపారు.

### ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య, వేములవాడ**



జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని వేములవాడలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై రాజన్న ఆలయ అనుబంధ దేవాలయ మైన భీమేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కోడె మొక్కులు చెల్లించుకున్నారు.అలాగే పట్టణంలోని మహంకాళి చౌరస్తా వద్ద జెండా ఆవిష్కరించి,కేక్ కట్ చేసి ఘనంగా సంబురాలు జరుపుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ మార్గదర్శకత్వంలో నడుస్తూ రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో జనసేన జెండా ఎగురవేసే దిశగా పని చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమ ంలో సిరిసిల్ల జిల్లా కోఆర్డినేటర్ పెంటల మహేష్,వేములవాడ నియోజకవర్గ నాయకులునేరెళ్ళ నరేష్ గౌడ్,కొలగాని చందు,పవన్, చింతపంటి సాయికృష్ణ,ఎడెల్లి హర్షక్,మెడిశెట్టి రోహిత్,శ్రవణ్,సాయి కిరణ్,దుమాల మనోజ్,షాదుల్ల,కామని ప్రశాంత్,పవన్ కళ్యాణ్ అభిమానులు,పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### మొదటి రోజు ఎస్ఎస్సి పరీక్ష ప్రశాంతం

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట మండలంలో శనివారం ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా ముగిశాయి ఈ పరీక్షల గాను మండలంలో ఆరు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు మండల విద్యాధికారి హేమలత తెలిపారు జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల ప్రభుత్వ బాలికల పాఠశాల ఆబాధి జమ్మికుంట హై స్కూల్ శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయం ఎస్వీ ఇంగ్లీష్ మీడియం తో పాటు వావిలాల గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసి విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించినట్లు ఎంఈఓ తెలిపారు మండలంలో మొత్తం 1092 మంది విద్యార్థులకు గాను మొదటిరోజు ఒక్క విద్యార్థి మాత్రమే గైర్హాజరైనట్లు ఎంఈఓ తెలిపారు

### పశువులకు గాలి కుంటు వ్యాధికి టీకా.

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలంలోని కాసులపల్లి గ్రామంలో సర్పంచ్ గద్దల రాజశేఖర్ ఆధ్వర్యంలో మండల పశువైద్యధికారి అఖిల్ రాజ్ పాడి ఆవులకు, గేదెలకు ఉచితంగా గాలి కుంటు వ్యాధి నివారణకు ఉచితంగా టీకా వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాలి కుంటు వ్యాధి నివారణకు టీకా వేయించడం వలన పశువులు ఈ వ్యాధి బారిన పడకుండా దోహద పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాల మిత్ర లు శ్రీనివాస్, రవీందర్ లు ఉన్నారు.

# ముస్లిం మైనారిటీ కుటుంబాలకు విహెచ్ఆర్ ఫౌండేషన్ రంజాన్ తోఫా

## - తనపై వస్తున్న ఆరోపణలకు ప్రజలే సమాధానం చెబుతారు - బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాళ్ల హరీష్ రెడ్డి

**సూర్య-గోదావరిఖని:** రంజాన్ పండుగ సందర్భంగా రామగుండం నియోజకవర్గంలోని ముస్లిం మైనారిటీ కుటుంబాలకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, విహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు వ్యాళ్ల హరీష్ రెడ్డి శనివారం రంజాన్ తోఫా పంపిణీ చేశారు. పట్టణంలోని మార్కండేయ కాలనీలో గల ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు ముస్లిం కుటుంబాలకు నిత్యావసర వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేసిందని గుర్తు చేశారు. ముస్లిం మైనారిటీల కోసం షాదీ ముబారక్, మహిళల కోసం కళ్యాణలక్ష్మి, వృద్ధులకు పెన్షన్లు, రంజాన్ తోఫా, క్రిస్టియన్లకు దుస్తులు, మహిళలకు బతుకమ్మ చీరలు, దళితులకు దళిత బంధు, రైతులకు రైతుబంధు వంటి పథకాల ద్వారా ప్రతి వర్గానికి సహాయం అందించిందన్నారు. ప్రతి ఇంటికి తాగునీరు, సాగునీరు అందించడమే కాకుండా వివిధ వర్గాల అభివృద్ధికి కార్పొరేషన్లు ఏర్పాటు చేసి రుణాలు కూడా మంజూరు చేశారని గుర్తు



చేశారు. అమెరికాలో ఉన్న సమయంలోనే తాను విహెచ్ఆర్ ఫౌండేషన్‌ను ఏర్పాటు చేసి పేద వారికి సహాయం చేయాలని సంకల్పం చానని, ముస్లింలు, ఆటో డ్రైవర్లు, ఆపదలో ఉన్న కుటుంబాలు సహా వివిధ వర్గాల పేదలకు అవసర మైనప్పుడు సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలోనే రామగుండం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఐటీ టవర్ నిర్మాణానికి అప్పటి ఐటి శాఖ మంత్రి కేటీఆర్ రూ.25 కోట్లు మంజూరు చేయించారని తెలిపారు. రామగుండం నియోజకవర్గంలో సేవ చేయాలనే తపనతో ఇక్కడికి వచ్చానని, తనకు పెరుగుతున్న ప్రజా మద్దతును ఓర్వలేక కొందరు అనవసర ఆరోపణలు చేస్తున్నారని, ప్రజలే వారికి సమాధానం చెబుతారని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ, హైదరాబాద్‌లో హైడ్రా పేరిట పేదల ఇళ్లను కూల్చివేస్తున్నారని, ఇక్కడ కూడా నిరుపేదల గుళ్లను కూల్చుతున్నారని ఆరోపించారు. అభివృద్ధి పేరుతో పారిశ్రామిక ప్రాంతాల్లో అనేక మంది ఉపాధి కోల్పోతున్నారని తెలిపారు. ఎన్టీపీసీ పరిసర ప్రాంతాల్లో సుమారు 30 ముస్లిం కుటుంబాలు రోడ్డున పడ్డాయని, గోదావరిఖని చౌరస్తా ప్రాంతంలో కూడా అనేక మంది ముస్లింలు ఉపాధి కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం రావాలని ప్రజలు ఆశిస్తున్నారని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎండీ.జమీలుద్దీన్ అహ్మద్, పార్టీ అధికార ప్రతినిధి ఎండీ.జాహిద్ పాషా, మాజీ కోఆప్షన్ సభ్యురాలు తస్నీం బాను, హస్సన్ చిష్టీ, అబ్దుల్ ఖాదీర్, ఏజాస్ షరీఫ్, ముజీబ్, సయ్యద్ అక్బర్, అతరోద్దీన్, పర్వ స్వాతి, జీనత్, బక్కి కిషన్, బొబ్బిలి సతీష్, బూరుగు వంశీ, క్రిష్ణ సాయి, బోట్ల పోచం, సిగిరి రాము, కొండా సురేష్, అనిల్, పోయిల రవి, కడమండ శ్రీహరి, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## వీణవంకలో ఘనంగా ఇఫ్తార్ విందు

### - ముఖ్య అతిథిగా హాజరైన ప్రణవ్ బాబు...

**సూర్య, వీణవంక**



ముస్లిం సోదరులు పవిత్రంగా జరుపుకునే రంజాన్ మాసం సందర్భంగా వీణవంక మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు సౌభ్రాతృత్వానికి వేదికగా నిలిచింది. మండల సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎండి. సాహెబ్ హుస్సేన్ నివాసంలో ఏర్పాటు చేసిన ఈ విందుకు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతో పాటు వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ?ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస దీక్ష విరమించిన అనంతరం ప్రణవ్ బాబు మాట్లాడుతూ రోజంతా కఠిన ఉపవాస దీక్ష (రోజా) చేపట్టి, సూర్యాస్తమయం తర్వాత అందరూ కలిసి భోజనం చేయడం ముస్లిం సోదరుల క్రమశిక్షణకు, ఐకమత్యానికి నిదర్శనం అని, వీణవంకలోని మసీదు అభివృద్ధి విషయంలో తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని, తన వంతు సహకారాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆ అల్లాను ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎక్కటి రఘుపాల్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్, సర్పంచ్ అందె శ్రీమతి కుమార్, జడల శ్రీకాంత్, జమ్మికుంట మార్కెట్ డైరెక్టర్ మాదాసి సునీల్, డైరెక్టర్ శ్రీపతి రెడ్డి, రషీద్, ధర్మకర్త మధుకర్ రెడ్డి, జగన్ రెడ్డి, తిరుపతి రెడ్డి, జైపాల్ రెడ్డి, రాంరెడ్డి, ఉప సర్పంచ్ మేక శ్రీనివాస్, అడిగొప్పుల సంపత్ సత్యనారాయణ, మాసాడి చొక్కారావు, శ్రీనివాస్,మసీదు పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## బి.ఏ., బి.బి.ఏ., బి.కాం., బి.ఎస్సి., పరీక్ష రుసుము గడువు పెంపు

**సూర్య కరీంనగర్**

శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో వివిధ కోర్సులలో పరీక్షల గడువు తేదీలను, పరీక్షల ప్రణాళికలను విడుదల చేసింది.బి.ఏ, బి.బి.ఏ, బి.కాం., బి.ఎస్సి., రెండవ, నాల్గవ, ఆరవ సెమిస్టర్ పరీక్ష ఫీజు గడువు పెంచారు. పరీక్షలు ఏప్రిల్ లో జరుగుతాయని పరీక్ష రుసుము 18-03-2026 లోపు కట్టవలసిందిగా, 300 రూపాయల అపరాధ రుసుముతో 24-03-2026 వరకు అనుమతించినట్లు తెలిపారు.ఎం.ఎడ్ (మాస్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్) మూడవ సెమిస్టర్ పరీక్షలు 23 -03 -20 26 నుండి 30-03-2026 వరకు జరగనున్నట్లుతెలిపారు.ఎల్. ఎల్. ఎం. (పి.జి)న్యాయ కోర్సుల్లో మూడవ సెమిస్టర్ పరీక్షలు 23 నుండి 25 వరకు జరగనున్నట్లు తెలిపారు.బ్యాచిలర్ ఆఫ్ ఫార్మసీ(బి.ఫార్మసీ) మూడవ ఐదవ సెమిస్టర్ పరీక్షల ప్రణాళికను విడుదల చేయగా 23-03-2026 నుండి 02-04-2026 వరకు జరుగుతాయని తెలిపారు.ఇతర వివరాలకు విశ్వవిద్యాలయ వెబ్సైటు లేదా ఆయా కళాశాలలో సంప్రదించవలసిందిగా పరీక్షలనియంత్రణ అధికారి డా.డి.సురేష్ కుమార్ తెలిపారు.

## కరీంనగర్‌లో నేడు మెగా ఎడ్యుకేషన్ ఫేర్

**సూర్య కరీంనగర్**




తెలంగాణ విద్యా సమితి ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లాలో మార్చి 15న (ఆదివారం) TNGO ఫంక్షన్ హాల్‌లో మెగా ఎడ్యుకేషన్ ఫేర్ నిర్వహించనున్నట్లు తెలంగాణ విద్యా సమితి స్టేట్ ప్రెసిడెంట్ తారక్ గౌడ్ తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగే ఈ ఎడ్యుకేషన్ ఫేర్‌లో దేశంలోని ప్రముఖ యూనివర్సిటీలు, విద్యాసంస్థలు పాల్గొని విద్యార్థులకు వివిధ కోర్సులు, ఉన్నత విద్య అవకాశాలు, కెరీర్ మార్గాలపై పూర్తి సమాచారం అందజేయనున్నట్లు చెప్పారు.ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులు, ఉన్నత విద్యపై ఆసక్తి ఉన్న యువతతో పాటు తల్లిదండ్రులకు ఇది మంచి అవకాశమని తెలిపారు. విద్యార్థులు తమ భవిష్యత్తుకు సరైన కోర్సు ఎంపిక చేసుకునేందుకు నిపుణుల నుంచి ఉచిత మార్గదర్శనం కూడా అందించబడుతుందని పేర్కొన్నారు.అందువల్ల విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని మెగా ఎడ్యుకేషన్ ఫేర్‌కు అధిక సంఖ్యలో హాజరు కావాలని తారక్ గౌడ్ కోరారు.

## కార్ల్ మార్క్స్ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు

**సూర్య కరీంనగర్**

దోపిడి రహిత సమాజం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు కార్ల్ మార్క్స్ అని సీపీఐ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు. ప్రపంచ కార్మిక వర్గానికి ఆయన రచనలు దిక్సూచిగా నిలిచాయని పేర్కొన్నారు.శనివారం సీపీఐ కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో కార్ల్ మార్క్స్ 143వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి చాడ వెంకటరెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ సమానత్వం, వర్గరహిత సమాజం కోసం కార్ల్ మార్క్స్ సిద్ధాంతాలు ప్రపంచానికి మార్గదర్శకమని తెలిపారు. ప్రజలందరూ ఐక్యంగా నిలిచి సమసమాజ స్థాపన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర, జిల్లా నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.




## ముస్లిం కమిటీ ఎన్నికల కమిషనర్ గా ఇమ్రాన్.

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని జమా మసీద్‌లో ముస్లిం మత పెద్దలు,ముస్లిం కమిటీ సమావేశం నిర్వహించి సెంట్రల్ ముస్లిం కమిటీ ఎన్నికల కమిషనర్‌గా సీనియర్ జర్నలిస్ట్ మొహమ్మద్ ఇమ్రాన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గతంలో ఎన్నికల కమిషనర్‌గా ఉన్న మహమ్మద్ అలీ గత నాలుగు సంవత్సరాలుగా ఎన్నికల నిర్వహణకు సంబంధించిన లెక్కలు చూపించకపోవడంతో పాటు నియమ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిం చారని ఆరోపిస్తూ మత పెద్దలు ఆయనను తొలగించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిషనర్ మొహమ్మద్ ఇమ్రాన్‌ను మత పెద్దలు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సెంట్రల్ ముస్లిం కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ భారీ, జనరల్ సెక్రటరీ హాజా నయుముద్దీన్ మంజూర్, అబ్దుల్ సజీద్, అఖీల్ ఉద్దిన్ జావీద్, పట్వారి సాజిద్, పట్వారి ముజాహిద్, మున్సిపల్ వైస్ చైర్మన్ మున్నా, కౌన్సిలర్లు కమల్, అయూబ్ ఖాన్, అఫ్రోజ్, అఫ్లె హదీస్ జగిత్యాల కమిటీ అధ్యక్షుడు అబ్దుల్ రషీద్, జమాతే ఇస్లామియా నాయకులు ఈమాదుద్దీన్, తౌహీద్ అలీ, పాత్రికేయులు మోసిక్, హైదర్ అలీ, అదిల్, ఫజల్ తదితరులు పాల్గొన్నారు.

## కమాన్‌పూర్‌లో పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎస్ఐ

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్‌పూర్ మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిర్వహిస్తున్న పదవ తరగతి వార్షిక పరీక్షా కేంద్రాన్ని కమాన్‌పూర్ ఎస్ఐ కొట్టె ప్రసాద్ శనివారం సందర్శించి పరిశీలించారు. పరీక్షలు ప్రశాంతంగా, క్రమశిక్షణతో సాగేందుకు భద్రతా ఏర్పాట్లు ఎలా ఉన్నాయో ఆయన తనిఖీ చేశారు. విద్యార్థులకు కల్పించిన సౌకర్యాలు, పరీక్షల నిర్వహణపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రం పరిసరాల్లో అనవసర రద్దీ లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళన చెందకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని ఎస్ఐ కోరారు. అధికారులు సమన్వయంతో పనిచేసి పరీక్షలు సజావుగా నిర్వహించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు.

## డీజిల్ బోజర్లను ప్రారంభించిన పి.ఓ ఉదయ్

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ రామగుండం-2 వ ఏరియాలోని ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ లోని కార్యాకలాపాలు మెరుగ్గా సాగడానికి ఉపయోగ పడే 16 కే డీజిల్ నూతన రెండు బోజర్లను ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉదయ్ హరిజన్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ఆఫీసర్ మాట్లాడుతు భద్రతా ప్రమాణాలను పాటిస్తూ సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించ చాలన్నారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం ఏఐటీయూసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ రాజాజీ, మేనేజర్ భరత్ కుమార్, బేస్ వర్క్ షాప్ ఇన్చార్జి రాజశేఖర్, షావల్స్ ఇంచార్జ్ నాగేశ్వర రావు, డ్రిల్స్ ఇన్చార్జ్ రామకిషోర్, డివై ఎస్ ఈ రామకృష్ణ, సంక్షేమాధికారి అజీజ్, ప్రాజెక్ట్ ఫిట్ సెక్రటరీ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



## జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్**

రాబోయే ఎన్నికల్లో సనాతన హైందవ ధర్మ రక్షణ ఎజెండాతో ముందుకు సాగుతామని జనసేన పార్టీ కరీంనగర్ పార్లమెంట్ కో-ఆర్డినేటర్ బేతి మహేందర్ రెడ్డి తెలిపారు. శనివారం జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నగరంలోని వావిలాలపల్లి గుండ్ల హనుమాన్ దేవాలయం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 మార్చి 14న పవన్ కళ్యాణ్ స్థాపించిన జనసేన పార్టీ ప్రజల్లో నమ్మకం పెంచుకుందని చెప్పారు. ప్రజా సమస్యలు, అవినీతి, అక్రమాలపై పోరాటమే పార్టీ లక్ష్యమని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఈ నెల 17వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

పెద్దపల్లి

ఆదివారం 15 మార్చి 2026 7


# పేదల వైద్యానికి సీఎం రిలీఫ్ ఫండ్ చేయూత

### - పెద్దపల్లి నియోజకవర్గంలో 238 మందికి 75,88,00 విలువైన చెక్కుల పంపిణీ
### - ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం - ఎమ్మెల్యే విజయరమణ రావు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పేద ప్రజల వైద్య ఖర్చులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ఎంతో ఊరటనిస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్.కే. గార్డెన్స్‌లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన వివిధ గ్రామాల 238 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.75,88,000 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక నాయకులతో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజల వైద్య ఖర్చులకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపశమనం కలిగిస్తుందని తెలిపారు. పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో, మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో పెద్దపల్లి నియోజకవర్గానికి దాదాపు రూ.1000 కోట్లకు పైగా అభివృద్ధి పనులు మంజూరు అయినట్లు తెలిపారు. ప్రజల దీవెనలతో ఎన్నికైన తాను ఎప్పుడూ ప్రజల సంక్షేమం కోసమే పని చేస్తున్నానని, నియోజకవర్గంలో పారదర్శక పాలన అందిస్తున్నామని అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో 100 పడకల నూతన ఆసుపత్రి భవన నిర్మాణం వేగంగా సాగుతోందని, ప్రభుత్వ ఆసుపత్రి సేవల విషయంలో రాష్ట్రంలోనే ముందంజలో ఉందని చెప్పారు. నియోజకవర్గంలో బస్సు డిపో ఏర్పాటు పనులు కూడా త్వరలో ప్రారంభం కానున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్లు నూగిళ్ల మల్లయ్య, బిరుదు రాధాకృష్ణ, మార్కెట్ చైర్మన్లు, పలు గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### - రోడ్డు భద్రత, సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండండి
### - పెద్దపల్లి డిసిపి బి. రామ్ రెడ్డి, ఏసీపి ఎం. రమేష్

**సూర్య మంథని**



ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల్లో భాగంగా పిల్లల భద్రత,"మత్తు పదార్థాల వినియోగం-అనర్థాలు",సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమాన్ని మంథని పోలీసుల ఆధ్వర్యంలో శనివారం స్థానిక నృసింహ శివ కిరణ్ గార్డెన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసిపి రమేష్, ప్రవచనకర్త నాయక్ మహారాజ్, మంథని మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదల వెంకన్న, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్ రెడ్డి హాజరయ్యారు. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ, మత్తు పదార్థాలకు బానిసలైతే ఎవరి భవిష్యత్తైనా నాశనం అవుతుందని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థి దశ నుంచే లక్ష్యాలను ఏర్పరచుకుని వాటిని సాధించే దిశగా ప్రతి ఒక్కరూ కష్టపడి చదువుకోవాలని సూచించారు. యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని, ప్రతి ఒక్కరూ మంచిగా చదువుకుని తమ ప్రాంతానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. యువతలో సహజంగా ఉన్న ఉత్సాహం,శక్తిని, క్రీడలు, చదువు, సమాజ అభివృద్ధి కోసం ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ వయసులో శారీరకంగా, మానసికంగా ఎక్కువ శక్తి ఉంటుందని,ఆ శక్తిని మత్తు పదార్థాల వైపు మళ్లిస్తే ముందుగా ఆరోగ్యం దెబ్బతింటుందని, ప్రభావం తరువాత జీవితమే ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు. మత్తు పదార్థాల వినియోగాన్ని పూర్తిగా దూరం పెట్టాలని, ఎవరికైనా అలాంటి అలవాటు ఉన్నట్లు తెలిసితే ముందుగా వారిని మార్చే ప్రయత్నం చేయాలని, మార్పు రాకపోతే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. మత్తు పదార్థాల అక్రమ రవాణా, వినియోగంపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా యువతలోనే జరుగుతున్నాయని పేర్కొన్నారు. నివేదికల ప్రకారం రోడ్డు ప్రమాదాల్లో 60 నుంచి 70 శాతం వరకు యువకులే బాధితులవుతున్నారని తెలిపారు. వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారును నడిపే సమయంలో సీటు బెల్ట్ ధరించాలని సూచించారు. ఎప్పుడూ రహదారి ఎడమ వైపునే ప్రయాణించాలని, భారీ వాహనాలను దాటేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని చెప్పారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనం నడపడం ప్రమాదాలకు ప్రధాన కారణమని హెచ్చరించారు. సైబర్ నేరాల విషయంలో కూడా విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, ఓటీపీలు అడగడం, అనుమానాస్పద లింకులు పంపడం వంటి మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. గతంలో తల్లిదండ్రులు అపరిచితులు ఇచ్చే చాక్లెట్‌లను తీసుకోవద్దని చెప్పేవారని, ఇప్పుడు అదే మోసం మొబైల్ ఫోన్ ద్వారా వచ్చే లింకులు, మెసేజ్‌ల రూపంలో జరుగుతోందని వివరించారు. మొబైల్ ఫోన్ ద్వారా ప్రపంచంతో అనుసంధానం సాధ్యం అవుతున్నప్పటికీ, అదే సమయంలో సైబర్ నేరస్థులకు కూడా అవకాశం కలుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మంథని ఎస్ఐ డి. రమేష్, మంథని మున్సిపల్ పాలకవర్గ సభ్యులు, గ్రామ సర్పంచులు, మాజీ సర్పంచులు, పోలీస్ సిబ్బంది, సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి మున్సిపల్ సేవలు భేష్...

### - ఆర్డీఎంఏ సహీద్ మసూద్ ప్రశంస

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా మున్సిపల్ రీజినల్ డైరెక్టర్ (RDMA) సహీద్ మసూద్ శనివారం పెద్దపల్లి పట్టణంలో విస్తృతంగా పర్యటించారు. పట్టణంలోని మున్సిపల్ సేవలు, అభివృద్ధి పనులపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.పర్యటనలో భాగంగా 32వ వార్డులో జరుగుతున్న శానిటేషన్ పనులను ఆర్డీఎంఏ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం మినీ ట్యాంక్ బండ్‌తో పాటు చందపల్లి నర్సరీని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలో పారిశుధ్య నిర్వహణ బాగుందని, మినీ ట్యాంక్ బండ్ పనులు అద్భుతంగా ఉన్నాయని కొనియాడారు. నర్సరీలో అన్ని రకాల మొక్కల పెంపకం, నిర్వహణ తీరుపై హర్షం వ్యక్తం చేశారు. పట్టణాన్ని మరింత పరిశుభ్రంగా ఉంచుకోవడంలో ప్రజలు మున్సిపల్ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.పట్టణ అభివృద్ధికి కృషి చేస్తున్న మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్‌ను ఈ సందర్భంగా ఆర్డీఎంఏ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ నూగిల్ల మల్లయ్య ఆర్డీఎంఏ సహీద్ మసూద్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, కౌన్సిలర్లు తిర్రి లత రాజు, పెంజర్ల రాకేష్, నాంసాని శ్రీనివాస్, మేనేజర్ లింగయ్య, ఏఈ సతీష్, టౌన్ ప్లానింగ్ అధికారి నరేష్, అకౌంటెంట్ నాగవేణి, జూనియర్ అసిస్టెంట్లు రమాకాంత్, సురేందర్, వార్డ్ ఆఫీసర్లు శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి సహకారం అందిస్తా...

### - సీనియర్ వైద్యులు డా. టి. వెంకటేశ్వర రావు

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని గౌరెడ్డిపేట గ్రామంలోని జీలుగుల మల్లిఖార్జున స్వామి ఆలయం అభివృద్ధికి సహకారం అందిస్తానని సీనియర్ వైద్యులు డా.తంగేడ వెంకటేశ్వర రావు అన్నారు. శనివారం ఆయన దర్శనం చేసుకొని పూజలు చేశారు. ఆలయం లోపల ఒక లక్ష 30 వేల రూపాయలతో గ్రానైట్ వేయిస్తానని అన్నారు. గతంలో కూడా ధ్వజస్తంభం ఏర్పాటు కూడా సహకరించారు. ఈ సందర్భంగా ఆయనను ఆలయ కమిటీ సభ్యులు శాలువ కప్పి మల్లిఖార్జున స్వామి ఫోటో ఇచ్చి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నలిగేటి కొమురయ్య, కాంగ్రెస్ నాయకులు కొమ్ము అభిలాష్, కమిటీ సభ్యులు బోడ్ల మహేశ్, పోసాని చంద్రయ్య, బూరం మొండయ్య, బొబ్బిలి రాజు ఉన్నారు.

## రాజ్ ఠాకూర్ పెళ్లిరోజు సందర్భంగా పారిశుధ్య కార్మికులకు చీరలు, స్వీట్లు పంపిణీ

**సూర్య-గోదావరిఖని**



రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్-మనాలి ఠాకూర్ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు చీరలు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ మేరకు శనివారం పట్టణంలోని లక్ష్మీ నగర్‌లో తాజాగా మాజీ కార్పొరేటర్ గనుముక్కుల తిరుపతి-మహాలక్ష్మి, గోదావరిఖని బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర మేయర్ మహంకాళి స్వామి హాజరై పారిశుధ్య కార్మికులకు చీరలు, స్వీట్లు అందజేశారు. నగర పరిశుభ్రత కోసం నిరంతరం కష్టపడుతున్న పారిశుధ్య కార్మికుల సేవలు అమూల్యమైనవని ఆయన అన్నారు. సమాజానికి సేవ చేసే వారికి గౌరవం ఇవ్వడం అందరి బాధ్యత అని గుర్తు చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్యతో పాటు పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు. అలాగే బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గుగ్గిళ్ళ రవీంద్రాచారి, పల్లెర్ల శ్రీనివాస్, సునీల్ జాదవ్, రాజన్న, శ్రీధర్, నార్ల ప్రసాద్, హనుమాన్ జాదవ్, దినకర్, రాకేష్, విష్ణు జాదవ్, సందీప్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులు కార్యక్రమ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎలిగేడు మండల కేంద్రంలో ప్రశాంతంగా ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు

**సూర్య - ఎలిగేడు**



ఎలిగేడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం పదో తరగతి (SSC) వార్షిక పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. పరీక్షా కేంద్రంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా సజావుగా పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ సూపరింటెండెంట్ ఎస్. లక్ష్మణ్ మాట్లాడుతూ, పరీక్షా కేంద్రంలో సుల్తాన్‌పూర్, ఎలిగేడు, దూళికట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన మొత్తం 66 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. అందులో 40 మంది బాలురు, 26 మంది బాలికలు ఉన్నారని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈవో) స్క్వాడ్ శారద సందర్శించి పరీక్షల నిర్వహణపై తనిఖీలు నిర్వహించారు. అదేవిధంగా ఎలిగేడు మండల తహసీల్దార్ యాకన్న కూడా పరీక్షా కేంద్రాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా కొనసాగుతున్నాయని చీఫ్ సూపరింటెండెంట్ ఎస్.లక్ష్మణ్ తెలిపారు.

# ఇక ఆన్‌లైన్‌లోనే వాహనాల శాశ్వత రిజిస్ట్రేషన్

**సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో**

**- డీలర్ పాయింట్ రిజిస్ట్రేషన్‌కు డిజిటల్ రూపం**

రాష్ట్రంలో ఈ ఏడాది జనవరి 24 నుంచి రవాణాశాఖ డీలర్ పాయింట్ రిజిస్ట్రేషన్ విధానాన్ని అమలు చేస్తోంది. దీనివల్ల ద్విచక్ర వాహనాలు, కార్ల కొనుగోలుదారులు తమ వాహనాలను ఆర్టీఏ కార్యాలయాలకు తీసుకెళ్లాల్సిన అవసరం లేకుండా షోరూమ్‌ల్లోనే రిజిస్ట్రేషన్ పూర్తయ్యే విధానం అమలులోకి వచ్చింది. అయితే ఇప్పటి వరకు డీలర్లు ఫారం--20తో పాటు ఇతర పత్రాలను పేపర్ రూపంలో స్పీడ్ పోస్టు లేదా కొరియర్ ద్వారా ఆర్టీఏ కార్యాలయాలకు పంపాల్సి వచ్చేది. ఈ ప్రక్రియ వల్ల పత్రాలు ఆలస్యంగా చేరడం, దరఖాస్తుల పరిశీలనలో జాప్యం ఏర్పడడం వంటి సమస్యలు ఎదురయ్యాయి. ఈ సమస్యలను దృష్టిలో ఉంచుకొని రవాణాశాఖ ఈ ప్రక్రియను పూర్తిగా డిజిటలైజ్ చేయాలని నిర్ణయించింది. ఇకపై డీలర్లు ఎలాంటి పేపర్ పత్రాలు పంపకుండా అన్ని పత్రాల స్కాన్ కాపీలను ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాల్సి ఉంటుంది.



**- ఇలా ఉంటుంది కొత్త విధానం**

కొత్త నిబంధనల ప్రకారం వాహన యజమాని, ఫైనాన్షియర్ (అవసరమైతే) సంతకాలతో కూడిన ఫారం--20తో పాటు ఇతర అవసరమైన పత్రాలను స్కాన్ చేసి ఆన్‌లైన్‌లో సమర్పించాలి. డీలర్లకు ప్రత్యేక లాగిన్‌లను కేటాయించి ఈ ప్రక్రియను నిర్వహించేలా రవాణాశాఖ చర్యలు తీసుకుంది. అలాగే ఈ నెల 13వ తేదీకి ముందు తాత్కాలిక రిజిస్ట్రేషన్ (౬=) పొందిన వాహనాలకు కూడా ఈ ఆన్‌లైన్ సదుపాయాన్ని అందుబాటులో ఉంచారు. అధికారులు డీలర్ల నుంచి అందిన దరఖాస్తులను గరిష్టంగా రెండు పని దినాల్లోపే పరిశీలించి ఆమోదించాలని సూచించారు.

**- ఆలస్యం చేస్తే చర్యలు**

డీలర్లు తమ వద్ద దరఖాస్తులను ఏడు రోజులకు మించి పెండింగ్‌లో ఉంచకూడదని రవాణాశాఖ స్పష్టం చేసింది. నియమాలు ఉల్లంఘిస్తే సంబంధిత డీలర్ల లాగిన్‌ను నిలిపివేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. అలాగే ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేసే పత్రాల నిజానిజాలకు పూర్తి బాధ్యత డీలర్లదేనని అధికారులు తెలిపారు. తప్పుడు లేదా నకిలీ పత్రాలు సమర్పిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు.

**- వాహనదారులకు ప్రయోజనం**

ఈ కొత్త విధానం వల్ల వాహన రిజిస్ట్రేషన్ ప్రక్రియ మరింత వేగంగా పూర్తయ్యే అవకాశం ఉంది. పేపర్ పత్రాల పంపిణీ అవసరం లేకపోవడంతో సమయం ఆదా అవుతుంది. అలాగే డిజిటల్ విధానం వల్ల పారదర్శకత పెరిగి, రిజిస్ట్రేషన్ ప్రక్రియలో జాప్యం తగ్గుతుందని అధికారులు భావిస్తున్నారు. రాష్ట్రంలోని అన్ని అధీకృత ఆటోమొబైల్ డీలర్లు ఈ మార్పులను గమనించి నేటి నుంచి పూర్తిగా ఆన్‌లైన్ విధానాన్నే అనుసరించాలని రవాణాశాఖ కమిషనర్ సూచించారు.

# తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వమే

(మొదటి పేజి తరువాయి)

ఆలయంకు చేరుకునేసరికి రాత్రి అయింది.. ఈ సందర్భంగా అంజన్న చెంతకు చేరిన బండి సంజయ్ ఆలయంలో మొక్కులు చెల్లించు కున్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ కరీంనగర్ పట్టణంలో అత్యధిక స్థానాలు నగరపాలక ఎన్నికల్లో గెలిచి అధికారం చేపట్టామని అన్నారు.. ఇక రాబోయే రోజులు తెలంగాణలో ఎక్కడ ఏ ఎన్నికలు జరిగినా బిజెపి పార్టీ హవా కొనసాగుతుంద న్నారు. దేశంలో ప్రధాని మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. కరీంనగర్ జగిత్యాల ప్రధాన రహదారి వెంట అడుగడుగునా గ్రామ గ్రామాన ప్రజలు మహిళలు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు నీరాజనాలతో జేజేలు పలికి నుదుట తిలకం దిద్ది మంగళహారతులతో మహిళలు స్వాగతం పలికారు. పాదయాత్ర చేపట్టిన రహదారి వెంట పాదయాత్ర చేస్తున్న కార్యకర్తలకు మజ్జిగ వాటర్ బాటిల్లను ఎక్కడికక్కడ సరఫరా చేశారు. బండి సంజయ్ పాదయాత్ర చేస్తున్న సమయంలో అలసట పొందిన గంగాధర లో భోజనం విరామం తర్వాత విశ్రాంతి తీసుకున్నారు. తర్వాత పాదయాత్ర కొనసాగించారు మల్యాల మండలం బలవంతపూర్ కు చేరుకున్న బండి సంజయ్ కు మండల బిజెపి బిజెపి శ్రేణులు పెద్ద ఎత్తున పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం బండి సంజయ్ రాత్రి వరకు మల్యాల మండలం కొండగట్టు అంజన్న స్వామి



ఆలయముకు చేరుకొని మొక్కులుచెల్లించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కరీంనగర్ మేయర్ గాకొలగాని శ్రీనివాస్ గెలుపొందిన బిజెపి కార్పొరేటర్లు జిల్లా మండల గ్రామ శాఖల అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వేం నరేందర్ రెడ్డిని అభినందించిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

**సూర్య కరీంనగర్**

తెలంగాణ రాష్ట్రం నుండి రాజ్యసభ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డిని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు డా. వి. నరేందర్ రెడ్డి హైదరాబాద్‌లోని వారి నివాసంలో కలిసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మార్గదర్శకంగా వ్యవహరిస్తున్న వేం నరేందర్ రెడ్డికి రాజ్యసభ సభ్యత్వం రావడం ఆనందదాయకమని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసిన వారికి గుర్తింపుగా ఈ పదవి లభించిందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు వారు మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విఎన్ఆర్ ఫౌండేషన్ కార్యకర్తలు పాల్గొన్నారు.






## అద్వితలో ఎర్లీ ఇయర్స్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**సూర్య కరీంనగర్**

అద్విత ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఎర్లీ ఇయర్స్ గ్రాడ్యుయేషన్ డే "ది మెటామార్ఫోసిస్ 2025--2026" అనే పేరుతో ఘనంగా నిర్వహించారు. ప్రీ-ప్రైమరీ విద్యను పూర్తి చేసిన చిన్నారులు గ్రాడ్యుయేషన్ కోట్స్, హ్యాట్స్ ధరించి సర్టిఫికెట్లు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి సంస్థ చైర్మన్ కొమరయ్య సౌగాని, డైరెక్టర్ అనుదీప్ సౌగాని ముఖ్య అతిథులుగా హాజరై చిన్నారులకు గ్రాడ్యుయేషన్ రోల్స్ అందజేశారు. చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు, గ్రాడ్యుయేషన్ వాక్, హ్యాట్ టాస్ కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## హత్య కేసులో సాయికి ఏసంబంధం లేదు

**సూర్య రామడుగు**

రామడుగు మండల కేంద్రంలో నవంబర్ 29న జరిగిన ఓ హత్య కేసు వివ రాల విషయాలపై మానవ సంబంధాలు మంట కలిసిన వేళ అన్న వార్త కథనాన్ని సూర్య దిన పత్రికలో ఈనెల 12న ప్రచురితం చేసింది.. ఈ కేసు లో మండల కేంద్రానికి చెందిన మామిడి నరేష్ 30 తన తోడబుట్టిన సోదరుడైన మామిడి వెంకటేష్ 37 ను మరి కొంతమందితో కలిసి హత్య చేసినట్లు పోలీసు విచారణలో తేలింది.. కాగా ఈ నెల 12న సూర్య దిన పత్రికలో సాయి అనే వ్యక్తి ఈ కేసులో నిందితులుగా ఉన్నట్లు పొరపాటున ప్రచురితమైంది.. కానీ సాయి అనే వ్యక్తికి ఈ కేసుకు ఎటువంటి సంబం ధం లేదు. పొరపాటున సాయి అనే పేరు ప్రచురితమైనందుకు చింతిస్తున్నాం..

## సర్కార్ దవాఖానలో డాక్టర్ గారి 'వెరైటీ బర్త్ డే '

(మొదటి పేజి తరువాయి)

సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆసుపత్రికి చెందిన ఆర్థోపెడిక్ వైద్యుడు పుట్టినరోజు వేడుకలు ఓటీ జోన్‌లోనే నిర్వహించడం స్థానికంగా సంచలనం రేపింది. అత్యంత శుభ్రత పాటించాల్సిన, స్టెరిలైజ్డ్ జోన్ అయిన ఓటీ ప్రాంతంలో సిబ్బందితో కేక్ కటింగ్ చేయడంపై రోగులు ఆందోళన చెందుతున్నారు. ఆపరేషన్లు జరిగిన తర్వాత ఇన్ఫెక్షన్ సోకే ప్రమాదం ఉంటుందని తెలిసినప్పటికీ, బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వైద్యులే ఇలా వ్యవహరించడం చర్చనీయాంశమైంది. శస్త్రచికిత్స నిమిత్తం వచ్చిన పేద రోగుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారా? అని స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ఆసుపత్రిలో క్రమశిక్షణను కాపాడాల్సిన వారే ఇలాంటి చర్యలకు పాల్పడడం ఏంటని ప్రజలు నిలదీస్తున్నారు. ఇప్పటికే ఆసుపత్రిలో గైనకాలజిస్ట్ లేకపోవడంతో గర్భిణీలు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది, దీనికి తోడు ఇలాంటి బాధ్యతారాహిత్య ఘటనలు ఆసుపత్రి ప్రతిష్టను దెబ్బతీస్తున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకంతో వచ్చే పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాల్సింది పోయి, ఇలాంటి వేడుకలతో కాలక్షేపం చేయడం సరికాదని స్థానికులు మండిప డుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యాధికారి స్పందించి, ఆపరేషన్ థియేటర్ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## పకడ్బందీగా పదో తరగతి పరీక్షల నిర్వహణ..

(మొదటి పేజి తరువాయి)

సూచించారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన తాగునీరు ప్రథమ చికిత్స మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మూత్రశాలలు మరుగుదొడ్లు తరగతి గదిలో తగిన వెంటిలేషన్ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడా ఎలాంటి చిన్న తప్పిదానికి అవకాశం ఇవ్వకుండా విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాసేలా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ అంతరాయం కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**- మున్సిపల్ కమిషనర్ తనిఖీ..**

సాయి కృష్ణ థియేటర్ సమీపంలో ఎస్సార్ డిజె స్కూల్లో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని కరీంనగర్ నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షా నిర్వహణ తీరు తెన్నులను పరిశీలించారు. విధులు నిర్వర్తిస్తున్న అధికారులకు తగిన సూచనలు చేశారు. పదవ తరగతి పరీక్షలు పక్కాగా నిర్వహించాలని ఎక్కడా ఎలాంటి తప్పులు జరగకుండా జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో వసతులపై అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరపాలని సూచించారు.

## ఎస్ఎస్‌సీ సెంటర్లలో అడిషనల్ కలెక్టర్ పర్యవేక్షణ

**సూర్య, తిమ్మాపూర్**



తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో, తిమ్మాపూర్ మండలంలోని ఎల్.ఎమ్.డి కాలనీ మరియు నుస్తులాపూర్ పరీక్షా కేంద్రాలను అడిషనల్ కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ తీరును పర్యవేక్షించేందుకు స్థానిక తహసీల్దార్‌తో కలిసి ఈ తనిఖీలు చేపట్టారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు కల్పించిన తాగునీరు, వెలుతురు, గాలి మరియు బెంచీల సౌకర్యాలను అడిషనల్ కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ కట్టుదిట్టంగా అమలు చేయాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిఘా ఉంచాలని సూచించారు. పరీక్ష రాస్తున్న విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాయాలని ధైర్యం చెప్పారు. ఇన్విజిలేటర్లు మరియు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, పరీక్షా పత్రాల పంపిణీలో ఎటువంటి జాప్యం జరగకూడదని తహసీల్దార్ మరియు చీఫ్ సూపరింటెండెంట్లకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ)తో పాటు తిమ్మాపూర్ మండల తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది మరియు విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

# నగరపాలక సంస్థ కార్యాలయాన్ని కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేస్తాం

## - స్థలం ఉండి ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్లు - మేయర్ మహంకాళి స్వామి

**సూర్య-గోదావరిఖని**

నిత్యం వందలాది మంది ప్రజలు సందర్శించే మునిసిపల్ కార్యాలయం పరిసరాలు పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉండేలా కార్పొరేట్ కంపెనీ కార్యాలయాల తరహాలో అభివృద్ధి చేస్తామని నగర మేయర్ మహంకాళి స్వామి తెలిపారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం మునిసిపల్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన ప్రత్యేక శుభ్రత డ్రైవ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ ఇంటా-బయటా పరిశుభ్రతపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా కార్యాలయ ఆవరణ శుభ్రపరిచే కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. కార్యాలయం చుట్టూ ప్రకృతి రమణీయమైన ఉద్యానవనాలను ఏర్పాటు చేసి అందంగా తీర్చి దిద్దుతామని చెప్పుకొచ్చారు. కార్యాలయం లోపల కూడా చిత్తు కాగితాలు, ఫైళ్ల దొంతరలు లేకుండా అల్మారాల్లో సక్రమంగా భద్రపరచాలని అధికారులకు సూచించారు. అమృత్ మిత్రల సహకారంతో కార్యాలయం చుట్టూ పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించారు. ముందుగా డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, 52వ డివిజన్ కార్పొరేటర్ చిదురాల నాగరాజుతో కలిసి



తెల్లవారుఝామున పట్టణంలోని కళ్యాణ్‌నగర్, కాకతీయనగర్ ప్రాంతాల్లో పర్యటించారు. ఊర్వశి థియేటర్ సమీపంలో కొనసాగుతున్న మురుగునీటి కాలువల్లో పూడిక తొలగింపు పనులను పరిశీలించారు. కాలువల పరిసర ప్రాంత ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పెద్ద కాలువ నుండి దుర్గంధం రాకుండా 2వ మోరీ వరకు బాక్స్ డ్రైయిన్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి త్వరలో పనులు పూర్తి చేయిస్తామని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ హామీ ఇచ్చారని తెలిపారు. అలాగే స్థానికులు రోడ్డు సమస్యను దృష్టికి తీసుకురాగానే రెండు నెలల్లో రోడ్డు నిర్మాణం పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు.ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ చెత్తను బహిరంగ ప్రదేశాల్లో, కాలువల్లో వేయకూడదని, మునిసిపల్ సిబ్బందికి అందించాలని సూచించారు. నెలకు యాభై రూపాయలు చెల్లిస్తే మునిసిపల్ సిబ్బంది ఇంటి వద్దకే వచ్చి చెత్త సేకరిస్తున్న నేపథ్యంలో చెత్తను బయట పడవేసే వారిపై ఇకపై జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆశయం మేరకు స్వచ్ఛ రామగుండం సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇల్లు పథకం కింద ఇల్లు నిర్మించుకుంటున్న లబ్దిదారు వెంకటేష్‌ను అభినందించారు. ఈ పథకాన్ని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నారని తెలిపారు. ముందుగా స్థలం ఉండి ఇల్లు లేని వారికి ఇళ్ల నిర్మాణం చేపడుతున్నట్లు, స్థలం లేని వారికి స్థలం గుర్తించి ఇళ్లు నిర్మించే చర్యలు కూడా కొనసాగుతున్నాయని చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్యతో పాటు పలువురు కార్పొరేటర్లు, నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి, ఎస్.ఈ గురువీర, ఈఈ పి.వి.రామన్, డీఈ షాభాజ్, ఏఈలు తేజస్విని, జమీల్, టీపీఎస్ నవీన్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ మధుకర్, మెప్మా సిబ్బంది, ఆర్పీలు పాల్గొన్నారు.

## ఘనంగా జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం పెద్దపల్లి నియోజకవర్గంలో రాసూరి హరికృష్ణ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు భారీ ఎత్తున పాల్గొని సందడి చేశారు.ముందుగా రైల్వే స్టేషన్ సమీపంలోని అభయ ఆంజనేయస్వామి ఆలయంలో హరికృష్ణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పెద్దపల్లి బస్టాండ్ సమీపంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుమారు 50 బైకులతో జనసేన నాయకులు,మహిళలు పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. 'జై జనసేన' నినాదాలతో పట్టణ పురవీధులు మారుమోగాయి.ఈ సందర్భంగా రాసూరి హరికృష్ణ మాట్లాడుతూ పవన్ కల్యాణ్ సిద్ధాంతాలను, ఆశయాలను గడపగడపకు తీసుకెళ్లి పార్టీని మరింత బలోపేతం చేస్తామని స్పష్టం చేశారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు జనసేన కుటుంబం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ కోఆర్డినేటర్ మంథని సంపత్, మూల హరీష్, కౌన్సిలర్ అభ్యర్థులుగా పోటీ చేసిన చెల్లల సుమ, గుండెటి లావణ్య, మెరుగు నరేష్‌తో పాటు జిల్లా నాయకులు కంపెల్లి కుమారస్వామి, ఈర్ల అజయ్, పేర్ల నీరజ్, కనుకుంట్ల శివకుమార్, కుంచం కుమారస్వామి, దశరథం, సిద్దు, భరత్ తదితర జనసైనికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

గ్రామ పంచాయతీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని, మల్టీపర్పస్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియూ) డిమాండ్ చేసింది. శనివారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావును కలిసి యూనియన్ నాయకులు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షుడు సిపెల్లి రవీందర్, కార్యదర్శి ఎండి ఖాజా మాట్లాడుతూ పంచాయతీ నిధుల ద్వారా వేతనాలు చెల్లించాలని ప్రభుత్వం మార్చి 2న జారీ చేసిన సర్క్యులర్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి, వారందరినీ 2వ పీఆర్సీ పరిధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. జీఓ నెం.51ని సవరించి, కార్మికులపై భారంగా మారిన మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని



విన్నవించారు.ఆన్‌లైన్‌లో నమోదు కాని కార్మికుల పేర్లను వెంటనే నమోదు చేయాలని,కారోబార్, బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని, నూతనంగా ఎన్నికైన సర్పంచుల వేధింపులు, కార్మికుల తొలగింపులపై చర్యలు తీసుకోవాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న బకాయి వేతనాలను విడుదల చేసి, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి తమ సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఇరుగురాల లచ్చయ్య, రెడ్డిమల్ల నగేష్, సహాయ కార్యదర్శి జంగపల్లి నరేష్, నాయకులు తీట్ల శ్రీనివాస్, దేవయ్య, ప్రేమ్ కుమార్, చిరంజీవి, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## మీర్జం పేటలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ లోని మీర్జంపేట గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన తిప్పని లలిత బూర్గా అశోక్ బత్తిని రాజు కీర్తిశేషులు సిరికొండ పోచాలు గత కొద్ది రోజుల క్రితం నా ఆరోగ్యంతో హాస్పిటల్ లో వైద్యం చేయించుకున్నారు. యొక్క ఆర్థిక స్థితి బాగా లేనందున స్థానిక సర్పంచ్ పోషా ల శైలజ సదానందం గౌడ్ వెంటనే స్పందించి ఎమ్మెల్యే విజయ రమణ రావు కు సమాచారం ఇవ్వగా ఆయన సూచన మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF)కి దరఖాస్తు చేయగా అవి మంజూరు కావడంతో స్థానిక సర్పంచ్ శైలజ సదానందం ఈరోజు చెక్కుల పంపిణీ చేశారు. ఇందులో తిప్పని లలిత 24000 రూపాయలు, బుర్గా అశోక్ 12000 రూపాయలు, బత్తిని రాజు 14000 రూపాయలు, సిరికొండ పో శాలు 26,000 రూపాయలు చెక్కులను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శైలజా సదానందం మాట్లాడుతూ అనారోగ్యంతో ఆసుపత్రిలో వైద్యం చేయించుకుని ఆర్థికంగా నష్టపోయిన వారిని ప్రభుత్వం ఆదుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. దీనికి సహకరించిన ఎమ్మెల్యే విజయ రమణారావుకు లబ్దిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్‌తో సహా పులి సురేష్, సిరికొండ సురేష్,తిప్పని సదయ్య, పోశాల కేదారమ్మ, ఉయ్యాల శ్రీధర్, పుల్లూరు కనకరాజు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల్లో ఆత్మరక్షణ నైపుణ్యాల వికాసానికి కరాటే శిక్షణ దోహదం

**సూర్య - పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లి శ్రీ ఆదర్శ పాఠశాలలో బిఎంఆర్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, శారీరక దృఢత్వం, ఆత్మరక్షణ నైపుణ్యాలను పెంపొందించేందుకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా నిలిచిందని పాఠశాల కరస్పాండెంట్ చిప్ప భాస్కర్ తెలిపారు. ఈ గ్రేడింగ్ టెస్ట్‌లో సుమారు 60 మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. క్రమశిక్షణతో చేసిన ప్రదర్శనల ద్వారా విద్యార్థులు యెల్లో, ఆరెంజ్, గ్రీన్ బెల్ట్‌లు సాధించి గురువుల ప్రశంసలు అందుకున్నారు. ఈ కార్యక్రమానికి చీఫ్ ఎగ్జామినర్‌గా బిఎంఆర్ కరాటే అకాడమీ ఫౌండర్ బండారి సంతోష్ (వరంగల్) హాజరై విద్యార్థుల ప్రతిభను పరిశీలించారు. డ్రాగన్స్ కుంగుఫూ గ్రాండ్ మాస్టర్ కొండేళ్ల సదానందం ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు మార్షల్ ఆర్ట్స్ ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిప్ప భాస్కర్, ప్రిన్సిపాల్ సుజాత మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు, ఆత్మరక్షణ కళల్లో కూడా ముందుండాలని సూచించారు. కరాటే శిక్షణ ద్వారా విద్యార్థుల్లో ధైర్యం, క్రమశిక్షణ, శారీరక దృఢత్వం పెరుగుతాయని తెలిపారు. కార్యక్రమ నిర్వహణలో కరాటే మాస్టర్ కర్ర వెంకటేష్‌తో పాటు కోచ్ లు వినయ్, శశి, దినేష్, రామ్ చరణ్ ముఖ్య పాత్ర పోషించారు. బెల్ట్‌లు సాధించిన విద్యార్థులను అభినందిస్తూ పాఠశాల యాజమాన్యం వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రామాభివృద్ధికి పూర్తి సహకారం

**- సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



గ్రామాభివృద్ధికి తన వంతుగా పూర్తి సహకారం అందిస్తామని రత్నాపూర్ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు అన్నారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పాలకవర్గ సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశంలో పలు అభివృద్ధి పనులను తీర్మానించారు. ఈ సమావేశంలో ఉప సర్పంచ్ భాద్రపు.ప్రవల్లిక ప్రశాంత్, సెక్రటరీ గంగుల సంతోష్, వార్డ్ సభ్యులు పబ్బా ప్రవంతి వెంకటేష్, కెక్కర్ల ఉష అశోక్, జక్కుల పద్మ చందన్, కలవేన రవి, బత్తిని ప్రశాంత్, అల్లి రమేష్, పున్నశీ మణి తేజ, జుట్టు యశోద సత్యనారాయణ, బత్తుల రాజమణి రమేష్,కారోబర్ కొండ పర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కేతిరి లక్ష్మి మృతికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**- ప్రజా సంఘాల నాయకులు, ఎరుకల హక్కుల సంఘం**

**సూర్య, ముత్తారం**

ముత్తారం మండల కేంద్రంలో భూ వివాదం కారణంగా మనస్తాపానికి గురై ఆత్మహత్యాయత్నం చేసి, చికిత్స పొందుతూ మరణించిన కేతిరి లక్ష్మి మృతి ఘటనపై శనివారం తీవ్ర నిరసన వ్యక్తమైంది. ఎరుకల కులానికి చెందిన కేతిరి లక్ష్మి, సారయ్య దంపతులు కొన్ని సంవత్సరాలుగా ఒక స్థలంలో నివాసం ఉంటున్నారు. ఆ స్థలాన్ని యజమానులు రామాలయ నిర్మాణానికి విరాళంగా ఇవ్వగా, గ్రామస్తులు లక్ష్మి కుటుంబాన్ని నివాసం ఖాళీ చేయాలని ఒత్తిడి తీసుకురావడంతో మనస్తాపం చెంది లక్ష్మి వారం రోజుల క్రితం ఆత్మహత్యకు పాల్పడి శుక్రవారం మృతి చెందారు. లక్ష్మి మృతికి కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎరుకల హక్కుల సంఘం రాష్ట్ర నాయకులు, మంథని ప్రజా సంఘాలు, ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు ముత్తారం కాసర్లగడ్డ చౌరస్తాలో నిరసన చేపట్టారు. లక్ష్మి చిత్రపటంతో బస్టాండ్ వద్ద బైఠాయించి నిందితులను శిక్షించాలని డిమాండ్ చేశారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గోదావరిఖని ఏసిపి, మంథని సి.ఐ ఆధ్వర్యంలో మంథని, రామగిరి, ముత్తారం ఎస్సైలు, సిబ్బంది భారీ బందోబస్తు నిర్వహించారు.



# పేదల సొంతింటి కల సాకారమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య కోనరావుపేట**

పేదలందరికీ సొంతింటి కల సాకారం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. కోనరావుపేట మండలంలోని రామన్నపేట గ్రామానికి చెందిన నేతుల భాగ్య-దేవరాజు ఇందిరమ్మ పథకంలో నిర్మించుకున్న నూతన గృహాన్ని శనివారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సామాన్య, పేద మధ్యతరగతి ప్రజలకు ప్రభుత్వం తోడుగా ఉంటుందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన హామీ మేరకు ఇళ్లు లేని ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ పథకం



లో భాగంగా ఇళ్లు మంజూరు చేస్తుందన్నారు. మంజూరైనా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల చెల్లింపులో మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాలోకి నిర్మాణ స్థితికి అనుగుణంగా డబ్బులు జమ చేస్తున్నట్లు తెలిపారు. ఏప్రిల్ నెలలో మరింత మందికి ఇళ్లు మంజూరు చేయనున్నట్లు పేర్కొన్నారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు వస్తాయని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చుకాయల ఎల్లయ్య, సర్పంచ్ కంది లక్ష్మి, ఉపసర్పంచ్ లచ్చిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాయిని ప్రభాకర్ రెడ్డి, మాజీ ప్యాక్స్ డైరెక్టర్ గర్జుల నాగిరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు ఆగేష్, సీనియర్ నాయకులు వీరవేని తిరుపతి యాదవ్, కంది రాజశేఖర్ రెడ్డి, తిరుపతి, కమలాకర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేద కుటుంబాలకు అండగా ప్రజా ప్రభుత్వం

**- చొప్పదండి ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలిపిన సుంకపాక పద్మ- ప్రవీణ్**

**సూర్య బోయినపల్లి..**



విలాసాగర్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి పథకం ద్వారా నిర్మించిన ఇంటికి నూతన గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. నిరుపేదలకు సొంత ఇల్లు కలను నిజం చేస్తూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇంటి పథకం ద్వారా గ్రామానికి చెందిన సుంకపాక పద్మ ప్రవీణ్ కుటుంబం తమ సొంత ఇంటి కలను సాకారం చేసుకున్నారు, ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ఏనుగుల కనకయ్య, ఉపసర్పంచ్ పొత్తూరి శైలజ-రాజు, వార్డ్ సభ్యులు పోలె శేఖర్ ఆధ్వర్యంలో రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన గృహప్రవేశ కార్యక్రమంలో చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం కృషిని కుటుంబ సభ్యులు స్మరించుకుని హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. తమకు సొంత ఇల్లు కలగడానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేసిన సహకారం మరువలేనిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మిరుదొడ్డి శ్రీనివాస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

**- సర్పంచ్ జిన్న అనూష అనిల్ కుమార్**

**సూర్య కోనరావుపేట**

పశువులకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని పల్లిమక్త సర్పంచ్ జిన్న అనూష అనిల్ అన్నారు. పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మండలంలోని పశువులకు సర్పంచ్ జిన్న అనూష అనిల్ శిబిరాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... పాడి పశువుల పెంపకం తో రైతులకు ఎంతో మేలు కలుగుతుందని, పాడి పశువుల వల్ల కలిగే ప్రధాన ఉపయోగాలను వివరించారు. ఆవులు, గేదెలు వల్ల రైతులకు పాలు, పాల ఉత్పత్తుల ద్వారా నిత్య ఆదాయం లభిస్తుందన్నారు. పశువుల పేడ సహజ ఎరువుగా పంటలకు ఉపయోగపడుతుందని, అలాగే ఎడ్లు వ్యవసాయ పనులలో రవాణాలో సహాయపడతాయన్నారు. ఇవి వ్యవసాయానికి అదనపు బలాన్ని ఇస్తూ రైతు కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తాయని చెప్పారు. పశువులకు సోకే గాలికుంటు వ్యాధుల వల్ల పశువుకు జ్వరం రావడం వల్ల పాలు తగ్గిపోయే ప్రమాదం ఉందని, కావున రైతులు సకాలంలో గాలికుంటు నివారణ టీకాలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీనివాస్, మండల పశువైద్యాధికారి డాక్టర్ పోట్లపల్లి సాహితీరావు, నాయకులు జిన్న అనిల్ కుమార్ పశువైద్య సహాయకులు కనక లక్ష్మి, శేఖర్, తిరుపతి రెడ్డి, గోపాల మిత్రలు దినేష్ గౌడ్, శ్రీకాంత్, పాడి రైతులు పాల్గొన్నారు.

## ఐదుగురిని కరిచిన కుక్క

**సూర్య, తంగళ్లపల్లి**



అరగంటలో పిచ్చికుక్క ఐదుగురిని కరిచింది. ఈ ఘటన తంగళ్ళపల్లి మండలం అంకుసాపూర్లో శనివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. అంకుసాపూర్లో పిచ్చికుక్క స్వైర విహారం చేసి ఇద్దరు ఐదు సంవత్సరాల లోపు పిల్లలు, ఇద్దరు యువకులు, ఓ మహిళలు కరిచిందని స్థానికులు తెలిపారు. ఇది గమనించిన స్థానికులు స్థానిక ఆసుపత్రికి తరలించారు. కుక్కల బిడ్డతో ఇబ్బందులు పడుతున్నామని అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు.

## ఘనంగా 13వ జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య మెట్‌పల్లి**



జనసేన 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పట్టణ జనసేన పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చెన్నకేశవ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అంబేద్కర్, వివేకానంద విగ్రహాలకు, పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసి, రాధ్య బ్లడ్ బ్యాంక్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. జనసేన సైనికులు, పవన్ కళ్యాణ్ అభిమానులు సుమారు 60 మంది స్వచ్ఛందగా రక్తదానం చేశారు. అయ్యప్ప గుడి ఆవరణలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం రోడ్డు పైన ఉండే నిరుపేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఆశయాలను ముందు తీసుకెళ్తామని, అలగే రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో జనసేన జెండా ఎగరవేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎలుగందుల అజయ్ కుమార్, బండి రమాదేవి, మ్యాదరపు మారుతి, అబ్బూరి ఆనంద్ రాజ్ గౌడ్, కోటగిరి అరుణ్ గౌడ్, వన్నెల రాకేష్, కదరి శ్రీకాంత్, పర్రె సంతోష్, రాంప్రసాద్, యూసుఫ్ నగర్ ఉపసర్పంచ్ బసవేని రమేష్, మణి సాయి, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు

**సూర్య, రాయికల్**



రాయికల్ మండల పరిధిలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమైనట్లు మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు తెలిపారు. ఈ పరీక్ష కి 776 మంది విద్యార్థులకు గాను 776 మంది విద్యార్థులు పరీక్ష కేంద్రానికి హాజరైనారని, మండల పరిధిలో జడ్.పి.హెచ్.ఎస్. బాలుర రాయికల్‌లో 251 మంది విద్యార్థులు, జడ్.పి.హెచ్.ఎస్.బాలికలు రాయికల్‌లో 250 మంది విద్యార్థులు, జడ్.పి.హెచ్.ఎస్ భూపతిపూర్ లో 118 మంది విద్యార్థులు, జడ్పీ హెచ్ఎస్ అల్లిపూర్ లో 157 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా రాయడం జరిగిందన్నారు. ఇందులో నలుగురు చీఫ్ సూపరింటెండెంట్, నలుగురు డిపార్ట్మెంటల్ అధికారులు, 43 మంది ఇన్విజిలేటర్‌లు పాల్గొనడం జరిగిందని ఆయన తెలిపారు.



కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ నిర్వహిస్తున్న అంజన్న ఆశీర్వాద యాత్రలో భారతీయ జనతా పార్టీ బోయిన్పల్లి మండల నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ యాత్రలో భాగంగా ప్రాంతంలోని పలు గ్రామాల ప్రజలను కలిసి వారి సమస్యలను తెలుసుకుంటూ, కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. యాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా బోయిన్పల్లి మండలానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై యాత్రకు మద్దతు ప్రకటించారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## సజావుగా 10వ తరగతి పరీక్షలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలో వాణి స్కూల్ లో సజావుగా పదవ తరగతి పరీక్షలు ప్రారంభం అయ్యాయని రామగిరి మండల ఎంఈఓ ఎనగందుల కొమురయ్య తెలిపారు. వాణి స్కూల్ సెంటర్‌లో వివిధ పాఠశాలల నుండి విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. కల్వచర్ల లోని జడ్పీ హెచ్ఎస్-27, నాగేపల్లి జడ్పీహెచ్ఎస్-34, బేగంపేట జడ్పిహెచ్ఎస్-19, రామగిరి కేజీబీవీ-40, కృష్ణవేణి స్కూల్-46, ప్రగతి స్కూల్-18, వాణి స్కూల్-54, కాకతీయ పాఠశాల-11 తో మొత్తం 249 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావడం జరిగిందని తెలిపారు. ఈ సెంటర్‌కు సిఎస్‌గా రొంపికుంట హెడ్ మాస్టర్ ఏం.నిర్మల జ్యోతి, డివోగా భరత్ రెడ్డి వ్యవహరించారని తెలిపారు. రామగిరి పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## ఎక్కువ నీరు తాగండి... కిడ్నీలను సంరక్షించుకొండి

**- హెల్త్ ఆఫీసర్ డా. పద్మ**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియా జనరల్ మేనేజర్ బండి వెంకటయ్య ఆదేశాలతో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మహి పాల్ ఆధ్వర్యంలో స్థానిక సెక్టర్-3 డిస్పెన్సరీనందు హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పద్మ కిడ్నీ వ్యాధులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చికిత్స గురించి శనివారం అవగాహన కల్పించారు. కిడ్నీలు ఆరోగ్యంగా ఉండాలంటే తరచుగా నీరు ఎక్కువ తాగాలని, పండ్లు కూరగాయలు పీచు పదార్థాలు ఎక్కువగా తినాలని, ఉప్పు వాడకం తగ్గించాలని, మద్యపానం ధూమపానం మాను కోవాలని పేర్కొన్నారు. తరచుగా కిడ్నీల పరీక్ష చేయించుకోవాలని, ఏదైనా తేడా కనిపించినట్లయితే వెంటనే వైద్యుని సంప్రదించి తగిన చికిత్సను తీసుకోవాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో హెల్త్ ఇన్స్పెక్టర్ రామకోటి, హెడ్ నర్స్ రమణమ్మ, ఆఫీస్ సిబ్బంది, కార్మిక కుటుంబాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**- అధికార ప్రతినిధి అరవింద్ రావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని అధికార ప్రతినిధి అరవింద్ రావు అన్నారు. ఈ నెల 18వ తేదిన జరుపబోతున్నా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్జీ-2 పరిధిలోని 8 వ కాలనీలోని సిఈఆర్ క్లబ్‌లో శనివారం ఉద్యోగుల భార్యమణులకు, సేవాసమితి సభ్యులకు, కాలనీ మహిళలకు త్రో బాల్, బాల్ ఇన్ ద బాస్కెట్, లెఫ్ట్ రైట్ ఆటలపోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు వంద మందికి పైగా మహిళలు ఉత్సాహంగా పాల్గొనగా గెలుపొందిన మహిళలకు ఈ నెల 18న ఎన్ సి ఒ ఏ క్లబ్‌లో జరుపబోయే మహిళా దినోత్సవం రోజున బహుమతి ప్రధానం చేస్తామని అధికార ప్రతినిధి అరవింద్ రావు (ఏజియం పర్సనల్) తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ సూపర్ వైజర్ నరెందర్ రెడ్డి, సేవాసమితి కో ఆర్డినేటర్ అనూష, జనరల్ అసిస్టెంట్ దీప్తి పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**సూర్య రుద్రంగి**

మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్రెడ్డి జన్మదిన వేడుకలను రుద్రంగి మండలం మానాల గ్రామంలో శనివారం ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకలు పురస్కరించుకొని బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు దేగావత్ తిరుపతి ఆధ్వర్యంలో సర్పంచ్లు, బిఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి మిఠయిలు పంపిణీ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం ప్రజల అభివృద్ధి కోసం, ప్రజల సమస్యలను తీర్చేందుకు ఎమ్మెల్యే వేముల ప్రశాంత్రెడ్డి అహర్నిషలు కృషి చేస్తున్నారన్నారు. ఉమ్మడి మానాల అభివృద్ధి కోసం కోట్ల నిధులు మంజూరు చేశారన్నారు. ఆయన ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, వారు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కోరుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు మాలోత్ రాందాస్, బుర్ర శంకర్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ పీసరి భూమయ్య, బీఆర్ఎస్ నాయకులు నరేష్ నాయక్, నాయిని రాజేశం, భూమనాయక్, మంగిలాల్, మోహన్, రవీంధర్, భూపతి, మారుతి, రాజులతో పాటు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నగరపాలక సంస్థ కార్యాలయాన్ని కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేస్తాం

## - స్థలం ఉండి ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్లు - మేయర్ మహంకాళి స్వామి

**సూర్య-గోదావరిఖని**

నిత్యం వందలాది మంది ప్రజలు సందర్శించే మునిసిపల్ కార్యాలయం పరిసరాలు పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉండేలా కార్పొరేట్ కంపెనీ కార్యాలయాల తరహాలో అభివృద్ధి చేస్తామని నగర మేయర్ మహంకాళి స్వామి తెలిపారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం మునిసిపల్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన ప్రత్యేక శుభ్రత డ్రైవ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ ఇంటా-బయటా పరిశుభ్రతపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా కార్యాలయ ఆవరణ శుభ్రపరిచే కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. కార్యాలయం చుట్టూ ప్రకృతి రమణీయమైన ఉద్యానవనాలను ఏర్పాటు చేసి అందంగా తీర్చి దిద్దుతామని చెప్పుకొచ్చారు. కార్యాలయం లోపల కూడా చిత్తు కాగితాలు, ఫైళ్ల దొంతరలు లేకుండా అల్మారాల్లో సక్రమంగా భద్రపరచాలని అధికారులకు సూచించారు. అమృత్ మిత్రల సహకారంతో కార్యాలయం చుట్టూ పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించారు. ముందుగా డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, 52వ డివిజన్ కార్పొరేటర్ చిదురాల నాగరాజుతో కలిసి



తెల్లవారుఝామున పట్టణంలోని కళ్యాణ్‌నగర్, కాకతీయనగర్ ప్రాంతాల్లో పర్యటించారు. ఊర్వశి థియేటర్ సమీపంలో కొనసాగుతున్న మురుగునీటి కాలువల్లో పూడిక తొలగింపు పనులను పరిశీలించారు. కాలువల పరిసర ప్రాంత ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పెద్ద కాలువ నుండి దుర్గంధం రాకుండా 2ఏ మోరీ వరకు బాక్స్ డ్రెయిన్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి త్వరలో పనులు పూర్తి చేయిస్తామని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ హామీ ఇచ్చారని తెలిపారు. అలాగే స్థానికులు రోడ్డు సమస్యను దృష్టికి తీసుకురాగానే రెండు నెలల్లో రోడ్డు నిర్మాణం పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ చెత్తను బహిరంగ ప్రదేశాల్లో, కాలువల్లో వేయకూడదని, మునిసిపల్ సిబ్బందికి అందించాలని సూచించారు. నెలకు యాభై రూపాయలు చెల్లిస్తే మునిసిపల్ సిబ్బంది ఇంటి వద్దకే వచ్చి చెత్త సేకరిస్తున్న నేపథ్యంలో చెత్తను బయట పడవేసే వారిపై ఇకపై జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆశయం మేరకు స్వచ్ఛ రామగుండం సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇల్లు పథకం కింద ఇల్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారు వెంకటేష్‌ను అభినందించారు. ఈ పథకాన్ని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నారని తెలిపారు. ముందుగా స్థలం ఉండి ఇల్లు లేని వారికి ఇళ్ల నిర్మాణం చేపడుతున్నట్లు, స్థలం లేని వారికి స్థలం గుర్తించి ఇళ్లు నిర్మించే చర్యలు కూడా కొనసాగుతున్నాయని చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్యతో పాటు పలువురు కార్పొరేటర్లు, నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి, ఎస్.ఈ గురువీర, ఈఈ పి.వి.రామన్, డీఈ షాభాజ్, ఏఈలు తేజస్విని, జమీల్, టీపీఎస్ నవీన్, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ మధుకర్, మెప్మా సిబ్బంది, ఆర్పీలు పాల్గొన్నారు.

## ఘనంగా జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం పెద్దపల్లి నియోజకవర్గంలో రాసూరి హరిక్రిష్ణ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు భారీ ఎత్తున పాల్గొని సందడి చేశారు. ముందుగా రైల్వే స్టేషన్ సమీపంలోని అభయ ఆంజనేయస్వామి ఆలయంలో హరిక్రిష్ణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పెద్దపల్లి బస్టాండ్ సమీపంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుమారు 50 బైకులతో జనసేన నాయకులు,మహిళలు పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. 'జై జనసేన' నినాదాలతో పట్టణ పురవీధులు మారుమోగాయి. ఈ సందర్భంగా రాసూరి హరిక్రిష్ణ మాట్లాడుతూ పవన్ కల్యాణ్ సిద్ధాంతాలను, ఆశయాలను గడపగడపకు తీసుకెళ్లి పార్టీని మరింత బలోపేతం చేస్తామని స్పష్టం చేశారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు జనసేన కుటుంబం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ కోఆర్డినేటర్ మంథని సంపత్, మూల హరీష్, కౌన్సిలర్ అభ్యర్థులుగా పోటీ చేసిన చెల్కల సుమ, గుండెటి లావణ్య, మెరుగు నరేష్‌తో పాటు జిల్లా నాయకులు కంపెల్లి కుమారస్వామి, ఈర్ల అజయ్, పేర్క నీరజ్, కనుకుంట్ల శివకుమార్, కుంచం కుమారస్వామి, దశరథం, సిద్దు, భరత్ తదితర జనసైనికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

గ్రామ పంచాయతీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని, మల్టీపర్పస్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) డిమాండ్ చేసింది. శనివారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావును కలిసి యూనియన్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షుడు సిపెల్లి రవీందర్, కార్యదర్శి ఎండి ఖాజా మాట్లాడుతూ పంచాయతీ నిధుల ద్వారా వేతనాలు చెల్లించాలని ప్రభుత్వం మార్చి 2న జారీ చేసిన సర్క్యులర్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించి, వారందరినీ 2వ పీఆర్సీ పరిధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. జీఓ నెం.51ని సవరించి, కార్మికులపై భారంగా మారిన మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని



విన్నవించారు. ఆన్‌లైన్‌లో నమోదు కాని కార్మికుల పేర్లను వెంటనే నమోదు చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్లకు స్పెషల్ స్టేటస్ కల్పించాలని, నూతనంగా ఎన్నికైన సర్పంచుల వేధింపులు, కార్మికుల తొలగింపులపై చర్యలు తీసుకోవాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న బకాయి వేతనాలను విడుదల చేసి, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించి తమ సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఇరుగురాల లచ్చయ్య, రెడ్డిమల్ల నగేష్, సహాయ కార్యదర్శి జంగపల్లి నరేష్, నాయకులు తీట్ల శ్రీనివాస్, దేవయ్య, ప్రేమ్ కుమార్, చిరంజీవి, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అనభేరి ప్రభాకర్ రావు 78వ వర్ధంతి

**సూర్య కరీంనగర్**

దేశ్‌ముఖ్ కుటుంబంలో పుట్టినా తాడిత, పీడిత అణగారిన వర్గాల కోసం ప్రాణాలు అర్పించిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు అనభేరి ప్రభాకర్ రావు ఆశయాలను కొనసాగించాలని సీపీఐ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం అనభేరి ప్రభాకర్ రావు 78వ వర్ధంతి సందర్భంగా నగరంలోని వెంకటేశ్వర టెంపుల్ సమీపంలోని ఆయన విగ్రహానికి చాడ వెంకటరెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్‌తో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ నిజాం నవాబు పాలనలో జరిగిన అణచివేతలకు వ్యతిరేకంగా అనభేరి ప్రభాకర్ రావు రైతాంగాన్ని చైతన్యపరుస్తూ రజాకార్లపై పోరాటం సాగించారని తెలిపారు. అమరవీరుల ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ శ్రేణులు ఉద్యమాలు కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్ర సువర్ణాక్షరాలతో లిఖించదగ్గదని, అనభేరి ప్రభాకర్ రావు వంటి అమరవీరుల చరిత్రను భవిష్యత్ తరాలకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర, జిల్లా నాయకులు మరియు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## అట్టహాసంగా కొనసాగిన బండి సంజయ్ పాదయాత్ర

**సూర్య గంగాధర**

కేంద్రమంత్రి బండి సంజయ్ అంజన్న ఆశీర్వాద యాత్ర పేరుతో చేపట్టిన పాదయాత్ర గంగాధరలో అట్టహాసంగా కొనసాగింది. గంగాధర శివారుకు చేరుకోగానే మండలంలోని బిజెపి కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. గంగాధర ఎక్స్ రోడ్ వద్ద నుంచి వచ్చిన కార్యకర్తలతో కిక్కిరిసిపోయింది. బిజెపి మండల నాయకులు కార్యకర్తలు బండి సంజయ్ ని గజమాలతో సత్కరించారు. మంత్రి వెంట పాదయాత్రగా కొండగట్టు వైపు బయలుదేరి వెళ్లారు.



## పది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ అందజేత..

**సూర్య రామడుగు**

రామడుగు మండలం గోపాల రావుపేట గ్రామ బేడ బుడ జంగం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు యూత్ సంఘం తరఫున శనివారం పరీక్ష ప్యాడ్లను అందజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ చెబుతూ మంచి ఫలితాలతో కులానికి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈ సంఘం అధ్యక్షులు పురాణం రమేష్ ప్రధాన కార్యదర్శి విభూతి రమేష్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.



## మోహన్ బాబు కుటుంబాన్ని పరామర్శించిన కర్రసత్య ప్రసన్న వెంకటరామిరెడ్డి

**సూర్య రామడుగు**

రామడుగు మండలం గోపాల రావుపేట మాజీ సర్పంచ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షు రాలు కర్ర ప్రసన్న వెంకట్రామిరెడ్డి దంపతులు కలిసిఅనంతోజు పద్మ శ్రీ తెలుగు చొప్పదండి శాసన సభ్యులు కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డాక్టర్ మేడిపల్లి సత్యం పిఏ మోహన్ బాబు కుటుంబాలను పరామర్శించారు. మోహన్ బాబు తండ్రి అనంతోజు రామకృష్ణ ఆచార్య అనారోగ్యంతో మృతి చెందగా  వారి కుటుంబ సభ్యులను  కర్ర వెంకటరాం రెడ్డి  కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి రామ్ వర్షించి ప్రగాఢ సానుభూతి తెలిపారు



## జేఎన్‌టీయూ లో ప్రోగ్రామింగ్ స్కిల్స్‌పై మూడు రోజుల శిక్షణ ముగింపు

**సూర్య కొడిమ్యాల**



కొడిమ్యాల మండలంలోని నాచుపల్లి  జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో మూడు రోజుల పాటు నిర్వహించిన 'సి ఎ డేటా స్ట్రక్చర్స్' ప్రోగ్రామింగ్ స్కిల్స్ శిక్షణ కార్యక్రమం శనివారం ముగిసింది. కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ కార్యాలయం, టాస్క్  సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. జి. నర్సింహా మాట్లాడుతూ విద్యార్థులు అకడమిక్ చదువులతో పాటు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శిక్షకుడు శ్రీ రమేష్ కొరివి మూడు రోజుల పాటు విద్యార్థులకు ప్రోగ్రామింగ్ నైపుణ్యాలపై శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ కోఆర్డినేటర్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.